నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 10 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 80
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ ఏకాదశి ఉ.9.45 వరకు, కృత్తిక మ.1.41, వర్జ్యం ఉ.4.52 నుంచి 6.23 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.31 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.10 వరకు

## భవిష్యత్తు యుద్ధంలో కాదు..
# బుద్ధుడిలో ఉంది




6 లో

- రష్యా, ఇజ్రాయెల్‌కు మోడీ సందేశం
- అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు ఛాన్స్ ఉన్నా.. బౌద్ధం స్వీకరించారు..
- భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం

మానవుడి భవిష్యత్తు యుద్ధంలో లేదని.. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నేడు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు.

## తిరుపతి ఘటన నా మనసును
# కలచివేసింది

- శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఎలాంటి అపశ్రుతి జరకూడదు..
- తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత నాది
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయాలు
- ఘటనపై న్యాయ విచారణ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం
- కాంట్రాక్టు ఉద్యోగాలూ ఇచ్చి అన్నివిధాలా ఆదుకుంటాం
- పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉంది
- మీడియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



తిరుపతి సంఘటన చాలా బాధాకరమైన ఘటన అని.. ఇది మనసును కలచివేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎప్పుడూ మనసా వాచా ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు..

వివరాలు-2లో


5 లో

## రెండో రోజూ నష్టాల్లో సూచీలు..

**సెన్సెక్స్ 528 పాయింట్లు, నిఫ్టీ 162 పాయింట్లు చొప్పున నష్టం**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి.



## మెక్సికన్ అమెరికా అని పిలిస్తే పోలా..

- ట్రంప్‌నకు మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా చురక
- ట్రంప్ విలీనం వ్యాఖ్యలకు ఆమె గట్టిగా కౌంటర్
- గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చాలి
- అక్రమ వలసదారులు, డ్రగ్స్ రవాణాను అడ్డుకోవాలి
- మెక్సికోపై టారిఫ్‌లు కఠినంగా విధిస్తామని హెచ్చరిక

వివరాలు-6లో

## కెనడా ప్రధాని రేసులో భారత సంతతి మహిళ

- ప్రస్తుతం వార్తల్లో నిలిచిన మహిళా నేత. అనితా ఇందిరా ఆనంద్
- కెనడా ప్రధాని పదవికి జస్టిన్ ట్రూడో రాజీనామా నేపథ్యంలో తెరపైకి అనిత
- న్యాయ నిపుణురాలిగా, ప్రజల పక్షాన నిలబడే రాజకీయ నాయకురాలిగా గుర్తింపు
- ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రధాని పదవికి ఎన్నికలు జరుగనున్నాయి



వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో
# సీఎం సమావేశం

- కీలక అంశాలపై చర్చ
- మధ్యాహ్నం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ


3 లో

నేడు మధ్యాహ్నం (శుక్రవారం) సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో భాగంగా.. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ దృష్టి పెట్టింది. కాగా.. ఈనెల 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది.

## హస్తిన పీఠం కోసం..
# బీజేపీ స్కెచ్



- మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఆప్ ప్రయత్నం
- ఆప్ పాలనకు గండి కొట్టేలా కమలనాథుల వ్యూహాత్మక అడుగులు


వివరాలు-6లో

## తప్పు జరిగింది..
# క్షమించండి

- తిరుపతి ఘటనాస్థలిలో పవన్ కళ్యాణ్
- ఘటనకు బాధ్యులపై డిప్యూటీ సీఎం, సీరియస్


7 లో

## అంతా ఇంతే!




లొట్టపీసు కేసు అన్నారుగా
గట్టి దెబ్బలే
తగులుతున్నట్టున్నాయ్ మరి

## ఈ ప్రశ్నలకు సమాధానాలేవీ
# ముఖ్యమంత్రి గారు?


7 లో

- అధికారులకు మారుతున్న సాంకేతికత ఉందా?
- పాలకవర్గ సభ్యుల్లో పూర్వానుభవం ఎందరికి ఉంది?
- కొత్త నిర్ణయాలు తీసుకునేప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఉందా?
- ఏపీలో తిరుమల ఒక భాగమేనా అక్కడి నిర్ణయాలపై సీఎం కార్యాలయం ఎందుకు పరిశీలన చేయలేక పోతుంది

## బీసీ కులాల లెక్కలు చెప్పండి
# నాన్చుడు వద్దు

- తెలంగాణలో ఇప్పటికే కులగణన పూర్తి
- అసెంబ్లీలో బిల్లు పెట్టి రిజర్వేషన్లు పెంచాలి
- లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరిక


3 లో

## కేటీఆర్‌కు సుప్రీం నో


3 లో

ఫార్ములా-ఈ రేసు కేసు వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.

# నేడు కలెక్టర్లతో సీఎం సమావేశం



● కీలక అంశాలపై చర్చ ● రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
● ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: నేడు మధ్యాహ్నం (శుక్రవారం) సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో భాగంగా.. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ దృష్టి పెట్టింది. కాగా.. ఈనెల 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసాకి ఆమోదముద్ర వేశారు. అలాగే.. ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం %-% ఎప్పటి నుంచి ఇవ్వాలనే అనే అంశాలపై చర్చించారు. ముఖ్యంగా.. రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్య భూములకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు కూడా ప్రతీ ఏటా 12 వేలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని రైతుకి ఇస్తామని అన్నారు. ఇదిలా ఉంటే.. ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# కేటీఆర్‌పై ఏసీబీ ప్రశ్నల వర్షం




● ఫార్ములా ఈ కార్ రేసు ఎందుకు తీసుకురావాలనుకున్నారు..? ● ఎవరి నిర్ణయం వల్ల నగదు బదిలీ చేశారు ● హెచ్ఎండీఏ నిధులు ఎలా బదిలీ చేశారు ● కేబినెట్ అనుమతి ఉందా ● నిధుల దుర్వినియోగంపైనే వరుసగా ప్రశ్నలు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ .. ఏసీబీ విచారణను ఎదుర్కొన్నారు. గురువారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి ఏసీబీ కార్యాలయానికి కేటీఆర్ చేరుకున్నారు. ఆ తరువాత ఏసీబీ విచారణ మొదలైంది. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అలాగే కేటీఆర్ వెంటనే లాయర్ రామచంద్రరావు ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. విచారణ సందర్భంగా పలు కీలక ప్రశ్నలను కేటీఆర్ ముందు ఉంచారు ఏసీబీ అధికారులు. హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపైనే వరుసగా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసులో రూ.55 కోట్లు విదేశీ కంపెనీకి మళ్లింపుపై కేటీఆర్‌ను అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆ నిధులను ఎందుకు మళ్లించారు.. నిబంధనలు పాటించారా.. నిధుల మళ్లింపుకు ఆర్థిక శాఖ పర్మిషన్ ఉందా అంటూ ఇలా వరుసగా కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రశ్నలు ఇవే :** రూ. 55 కోట్లు విదేశీ కంపెనీకి ఎందుకు చెల్లించారు? ఇది నిబంధనలకు విరుద్ధమని మీకు తెలియదా? ఆర్బీఐ పర్మిషన్ ఎందుకు తీసుకోలేదు? కేబినెట్ ఆమోదం లేకుండానే నిధులు మళ్లింపా? ఆర్థిక శాఖ పర్మిషన్ అవసరం లేదనుకున్నారా? అగ్రిమెంట్లు, చెల్లింపులన్నీ మీ ఆధ్వర్యంలోనే జరిగాయా? కేటీఆర్ ఆదేశాల మేరకే నగదు రిలీజ్ చేశామన్న అధికారులు చెపుతున్నారు మీ సమాధానం ఏంటి ? అసలు హైదరాబాద్‌లో ఫార్ములా రేస్ ప్రతిపాదన ఎవరిది? ఈ ప్రతిపాదనను ఎవరు ఆమోదించారు? హైదరాబాద్‌లోనే ఈ ఫార్ములా రేస్‌ను ఎందుకు నిర్వహించాలనుకున్నారు? రేస్ నిర్వహించడం వలన ప్రభుత్వానికి ఏమైనా ప్రయోజనం లభించిందా? ఎఫ్ఈవో కంపనీకే ఎందుకు ఈ రేస్ నిర్వహణ బాధ్యతలు ఇచ్చారు? కేటీఆర్, మీకు అధికారులు నగదు బదిలీ చేస్తే ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారా? నగదు బదిలీ అనే అంశం నిబంధనలకు విరుద్ధం అనేది మీ అధికారులు మీ దృష్టికి తీసుకొచ్చారా? నిబంధనలు విరుద్ధంగా నగదు బదిలీ చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు వస్తాయని అధికారులు మీకు చెప్పారా ? హెచ్చరించారా? నిబంధనలు పట్టించుకోకుండా 55 కోట్లు నగదు ఎందుకు బదిలీ చేయాల్సి వచ్చింది? నగదు బదిలీ చేసే సమయంలో రూల్స్ బ్రేక్ చేయమని మీరే చెప్పారా? అరవింద్ కుమార్ మాత్రం మీ ఆదేశాలతో నగదు బదిలీ చేశామని వాంగ్మూలం ఇచ్చారు. దీనికి మీ సమాధానం ఏంటి? గ్రీన్ కో కంపనీ స్పాన్సర్ షిప్ నుంచి వైదొలిగింది? స్పాన్సర్ షిప్‌లో ఉన్న కంపనీ మీకు ఎలక్ట్రోల్ బాండ్లు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ఈ స్పాన్సర్ షిప్ ద్వారా ఆ కంపనీకి ప్రయోజనం చేకూరిందా? మీపై మోపిన అభియోగాలు పై మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారు ? నగదు బదిలీ అంశం కేబినెట్ దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదు? కేబినెట్ నుంచి అనుమతులు లేకుండా ఎలా బదిలీ చేస్తారు? బదిలీ అయిన నగదు తిరిగి హెచ్ఎండీఏ ఖాతాకు వచ్చిందా లేదా ? మీకు సమాచారం ఏమైనా ఉందా ? అంటూ వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది.

**ఈడీ విచారణకు అరవింద్:** మరోవైపు ఫార్ములా ఈ కేసులో అటు ఏసీబీ.. ఇటు ఈడీ అధికారులు దూకుడు పెంచారు. ఓ వైపు కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తుండగా.. ఈ కేసులో ఏ2 గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ అధికారులు విచారిస్తున్నారు. కాసేపటి క్రితమే ఈడీ విచారణకు అరవింద్ కుమార్ హాజరయ్యారు. నిన్న ఏసీబీ విచారణను అరవింద్ కుమార్ ఎదుర్కున్న విషయం తెలిసిందే. దాదాపు ఆరు గంటల పాటు ఐఏఎస్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఆయన నుంచి పలు కీలక సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అరవింద్ కుమార్, దాన కిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

# మాది రైతు సంక్షేమ ప్రభుత్వం

● రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం ● రైతు సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసింది : మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి : ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతన కల్లు గ్రామంలో గంగాదేవి పాడు ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. రైతులను ఆదుకునే ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు మంత్రి తుమ్మల. తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే అని ఆయన వ్యాఖ్యానించారు. రైతులను అన్ని రంగాలలో నడిపించే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి చేయమన్నారని, రైతుల కోసం సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించేందుకు కృషి చేశా అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందించేందుకు కృషి చేశానన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. అంతేకాకుండా..' ఎన్ఎస్పి ద్వారా సాగర్ జలాలు అందకపోతే గోదావరి జలాలతోనైనా పంటలు పండించేందుకు కృషి చేస్తా. రైతుల కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసి సహకార సంఘాలను బలోపేతం చేస్తా. వారికి సబ్సిడీపై యంత్రాలను అందించేందుకు కృషి చేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. గోదావరి జలాలతో వైరా, మధిర సత్తుపల్లి ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసపాలన కొనసాగింది. అప్పుల రాష్ట్రంగా మిగిలింది.' అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మండిపడ్డారు.



# భూభారతికి గవర్నర్ ఆమోదం

● వీలైనంత త్వరగా అమలులోకి ● ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తెలంగాణ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిన సంగతి తెలిసిందే.. 2024 డిసెంబరు 18న అసెంబ్లీలో ఈ బిల్లును రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రవేశపెట్టారు. అదే నెల 20న శాసనసభలో, 21న శాసనమండలిలో బిల్లుపై చర్చ జరిగిన అనంతరం సభలు ఆమోదించాయి. అనంతరం.. భూభారతి బిల్లు గవర్నర్ కార్యాలయానికి చేరింది. తాజాగా.. "భూభారతి" చట్టానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని చెప్పారు. ఈ చట్టంలో పాలు పంచుకున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని.. అందుకు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. కాగా.. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు.

# నేడు రాజస్థాన్‌కు మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజస్థాన్ రాష్ట్రంలో ని ఉదయపూర్ పట్టణంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రేపటి నుంచి చింతన్ శివిర్ కానుంది. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, అంగన్వాడి పోషన్ 2.0 పై చర్చ, తెలంగాణ ప్రభుత్వం తరపున చింతన్ శివిర్ కు మంత్రి సీతక్క హాజరు కానున్నారు. శుక్రవారం రాత్రి ఉదయపూర్‌కి మంత్రి సీతక్క బయలుదేరి చేరుకుంటారు. శనివారం చింతన్ శివిర్ లో మంత్రి సీతక్క ప్రసంగించమన్నారు. తెలంగాణలో మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేకంగా అమలవుతున్న పథకాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న సహకారం వంటి అంశాల పై మంత్రి సీతక్క ప్రసంగిస్తారు.

# తెలంగాణ కోసం చావడానికి సిద్ధంగా ఉన్నా

● ఏసీబీ విచారణకు ముందు కేటీఆర్ ప్రెస్ మీట్ ● కేటీఆర్ వెంట ఆయన తరపు న్యాయవాది రామచంద్రరావు ● తనపై కొనసాగుతున్న రాజకీయ ఆరోపణలపై ఘాటైన ప్రకటన చేసిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు (కెటిఆర్) గురువారం తన నివాసం నుండి అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విచారణకు హాజరయ్యేందుకు బయలుదేరారు. కేటీఆర్ వెంట ఆయన తరపు న్యాయవాది రామచంద్రరావు, సీనియర్ బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. ఏసీబీ కార్యాలయానికి వెళ్లే ముందు కేటీఆర్ తన నివాసం వెలుపల మీడియాతో మాట్లాడుతూ, తనపై కొనసాగుతున్న రాజకీయ ఆరోపణలపై ఘాటైన ప్రకటన చేశారు. విలేకరులతో కేటీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ కుమారుడిగా, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాట యోధుడిగా, కె.చంద్రశేఖరరావు (కేసీఆర్) సైనికుడిగా తెలంగాణ ప్రతిష్ఠను పెంచేందుకు, హైదరాబాద్‌ను నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించాను. ఫార్ములా ఈ కార్ రేస్ వంటి ఈవెంట్‌లను నిర్వహించడం అనేది గ్లోబల్ మ్యాప్‌లో బీఆర్ఎస్ గవర్నెన్స్ యొక్క పదేళ్లలో, మేము మా కంపెనీకి బహుళ-కోట్ల కాంట్రాక్టులను ఇవ్వలేదు బంధువులు లేదా ల్యాండ్ క్రూయిజర్ల వంటి లగ్జరీ వాహనాలను అవినీతి ద్వారా సంపాదించుకున్న నేను ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడలేదు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తన ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు కేసులు బనాయించి ఫిరాయింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "కాంగ్రెస్ బురద జల్లడం ద్వారా పొలిటికల్ మైలేజీని పొందాలని చూస్తోంది. రేవంత్ రెడ్డి నాపై కేసులు పెట్టి దృష్టి మరల్చాలనుకుంటున్నాడు. అయితే నేను స్పష్టంగా చెప్పనుమాకు భయం లేదు. నేను దుర్మార్గుల ముందు తలవంచను. మీకు కావాల్సినన్ని కేసులు పెట్టండిబీ న్యాయవ్యవస్థపై మాకు విశ్వాసం ఉంది , అన్ని ఆరోపణలపై చట్టబద్ధంగా పోరాడుతాము" అని కేటీఆర్ అన్నారు. క్విడ్ ప్రోకో ఆరోపణలను కొట్టిపారేసిన కేటీఆర్.. తానేమీ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. అవినీతిలో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ రెడ్డి నేను నీలాగా కాదు.. నీలాంటి నీచమైన, నీచమైన కార్యకలాపాలకు పాల్పడలేదు.. అంతిమంగా నిజమే గెలుస్తుంది' అంటూ రేవంత్ రెడ్డిపై నేరుగా విరుచుకుపడ్డారు. అవసరమైతే తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేస్తాను అని గర్వంగా చెబుతున్నాను.

# బకాయిలు చెల్లించాల్సిందే

● తెలంగాణా సర్కార్‌కు మద్యం కంపెనీల అల్టిమేటం ● కాంగ్రెస్ సర్కార్‌కి షాక్ ఇచ్చిన గ్లోబల్ లిక్కర్ కంపెనీలు ● సుమారు రూ.3,800 కోట్లు బకాయిలు చెల్లించాలంటూ డిమాండ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ సర్కార్‌కి గ్లోబల్ లిక్కర్ కంపెనీలు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు మోసిన డియాజియో, పెర్నోడ్ రికార్డ్, కార్ల్స్‌బర్గ్ వంటి మద్యం కంపెనీలు తెలంగాణ ప్రభుత్వం తమకు దాదాపు 466 మిలియన్ డాలర్లు (సుమారు రూ.3,800 కోట్లు) బకాయిలు చెల్లించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ వారంలో, ప్రముఖ బీర్ తయారీ సంస్థ అయిన హైనెకెన్.. తమ అనుబంధ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ ద్వారా తెలంగాణకు బీరు సరఫరాను నిలిపివేసింది. ఈ విషయం ఖరీదైన మందుబాబులకు చేదు వార్తే. ఇక దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపుల్లో జాప్యం చేయడమే కాకుండా, 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ధరల పెంపునకు కూడా అనుమతించకపోవడమే. ప్రపంచంలోనే ఎనిమిదవ అతిపెద్ద మద్యం మార్కెట్ భారతదేశం. 2022 నాటి యూరోమానిటర్ నివేదిక ప్రకారం ఇక్కడ ఏకంగా 45 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం ఉంది. అయితే, ఇక్కడ ఆల్కహాల్ ధరలను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయిస్తాయి. ఎందుకంటే, మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం వాటికి ముఖ్యమైన వనరు. తెలంగాణలో మద్యం కంపెనీలు తమ ఉత్పత్తులను నేరుగా దుకాణాలకు సరఫరా చేయలేవు. అవి కేవలం ప్రభుత్వ ఆధ్వర్యంలోని డిపోలకు మాత్రమే సరఫరా చేయాలి. ఆ తర్వాత డిపోల ద్వారానే రిటైల్ వ్యాపారులకు చేరుతుంది. దీంతో, కంపెనీలు డబ్బుల కోసం పూర్తిగా ప్రభుత్వంపైనే ఆధారపడాల్సి వస్తోంది. తెలంగాణలో 70% మార్కెట్ వాటాతో బీర్ రంగంలో అగ్రగామిగా ఉన్న యునైటెడ్ బ్రూవరీస్ చెల్లింపులు ఆలస్యం కావడంతో తమ ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం తమకు రూ.660 కోట్లు బకాయి ఉందని తెలిపింది. ఇక కార్ల్స్‌బర్గ్ కంపెనీకి దాదాపు రూ.40 కోట్లు, ఏబీ ఇన్ బెవ్ సంస్థకు రూ.150 కోట్లు ఇవ్వాల్సి ఉంది. విస్కీ, స్కాచ్ తయారీదారులకు ఇంకా ఎక్కువ మొత్తం బకాయిలు ఉన్నాయి. పెర్నోడ్ రికార్డ్ సంస్థ ఏకంగా రూ.1500 కోట్లు, దయాజియో రూ.1,000 కోట్లు రూపాయలు రావాల్సి ఉందని వాపోతున్నాయి. మద్యం పరిశ్రమ సంఘాలు ఈ ఆలస్య చెల్లింపుల వల్ల కంపెనీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. అక్టోబర్ 3న తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలో మొత్తం బకాయిలు 606 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయని అవి వెల్లడించాయి. అయితే, తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు మాత్రం యునైటెడ్ బ్రూవరీస్ చర్యను ధరలు పెంచేందుకే ఆడుతున్న 'ట్రిక్' గా అభివర్ణించారు. ధరలు పెరిగితే వినియోగదారుల డిమాండ్ తగ్గుతుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, అన్హ్యూజర్-బుష్ ఇన్ బెవ్, పెర్నోడ్ రికార్డ్ సంస్థలపై మార్కెట్ గుత్తాధిపత్యానికి పాల్పడ్డాయనే ఆరోపణలపై విచారణ జరుగుతోంది.

# సుప్రీంకోర్టులో సినీనటుడు మోహన్‌బాబుకు ఊరట

● విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని ఆదేశించిన ధర్మాసనం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: సినీ నటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబు సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కాగా మంచు మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసు లో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది. కాగా మోహన్ బాబు జర్నలిస్టుపై దాడి చేయడం వల్ల ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో హత్యాయత్నం ఆరోపణలపై మోహన్ బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

● ఫార్ములా-ఈ రేసు కేసు వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫార్ము లా-ఈ రేసు కేసు వ్యవహారంలో భా రాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు సుప్రీం కోర్టులో చుక్కెదు రైంది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై తక్షణ విచారణ అవసరం లేదని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. జనవరి 15న క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుపుతామని వెల్లడించింది. మరోవైపు, ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్ నేడు ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు.రేసు నిర్వహణకు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఇచ్చిన ఆదేశాలపై భారాస నేతను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అర్వింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్, రికార్డ్ చేసిన అంశాల ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఒప్పందంలో కేటీఆర్ పాత్ర, విదేశీ సంస్థకు నగదు చెల్లింపుల్లో ఇచ్చిన ఆదేశాలపై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

# కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాష్ట్రం దోపిడీకి గురైంది

● కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ ● సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఆయనకు ఊరట లభించలేదు ● దీంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు ● కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేసీఆర్ కుటుంబంపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారని ఆరోపించారు. సుప్రీం కోర్టు, హైకోర్టులలో కేటీఆర్‌కు ఊరట లభించలేదు.. అందుకే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కేటీఆర్‌ను దుయ్యబట్టారు. కేటీఆర్‌కు హైదరాబాద్ పై ఒక స్పష్టత లేదు.. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్‌లకు పాల్పడ్డారని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారని పేర్కొన్నారు. కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారని బల్మూరి వెంకట్ తెలిపారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబాయ్ కాదా.. అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో చెల్లె కవిత ఇరుక్కుని ఊసలు లెక్క పెట్టింది నిజం కాదా అని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో అదానీతో కేసీఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటని అన్నారు. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెరలేపింది కేటీఆర్ అని బల్మూరి వెంకట్ ఆరోపించారు.



శ్రీకాకుళం జిల్లా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ డి.రమేష్, నరసన్నపేట రిపోర్టర్ బి. గోపాలకృష్ణ, శ్రీకాకుళం రిపోర్టర్ ఎస్. శ్రీధర్, పోలాకి రిపోర్టర్ కె. రమేష్ పాల్గొన్నారు.

# నాన్చుడు వద్దు

● బీసీ కులాల లెక్కలు చెప్పండి ● తెలంగాణలో ఇప్పటికే కులగణన పూర్తి ● అసెంబ్లీలో బిల్లు పెట్టి రిజర్వేషన్లు పెంచాలి ● లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో ఇప్పటికే కుల గణన పూర్తి చేశామని ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీ కులాల లెక్కలు తెలియజేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ కులగణన పూర్తి చేశారు. దాదాపు 55 శాతం జనాభా ఉన్నట్లు తెలిసింది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. త్వరలో జరుపుతామంటే బీసీల రిజర్వేషన్లు పెంచడానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. మొదట అసెంబ్లీలో రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయాలని సూచించారు. గురువారం రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి అధ్యక్షతన బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కృష్ణయ్య మాట్లాడుతూ జనాభా లెక్కలు యున్నవి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు ఉంది ఇంకా అసెంబ్లీలో చట్టం చేస్తే ఇంకా చట్టపరమైన న్యాయపరమైన అవరోధాలు ఉండమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచకపోతే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెందాలి. కులగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పెంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోదలు యుండవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంటర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెందాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెందకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామ రావు సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ వార్డులు - మున్సిపాల్ ఎన్నికలలో 20 శాతం రిజర్వేషన్లు పెంచారు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెందాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం రం 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కానసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2015లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి లేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కృష్ణయ్య హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ నేతలు నందగోపాల్, ర్యాగ రమేష్, పగిళ్ల సతీష్, రఘుపతి, ఉడుత మల్లేష్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు...**

1. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బి.సి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాత ఎన్నికలు జరపాలి. 2. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి. 3. రాష్ట్రంలో ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం యున్న 11 ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలన్నారు. 4. పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. 5. బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. 6 . బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. 7. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి రిజర్వేషన్లను 50 శాతం కు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి. 8. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలి.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.62/SE (KZ)/GHMC/TA/2024-25, తేది: 08-01-2025
పని పేరు: కుక్కలను పట్టుకునే పనులు మొత్తం అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 71,59,515/- బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 09-01-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ముగింపు తేది మరియు సమయం: 16-01-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: SE (KZ), GHMC, సెల్: 8790522144. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.RO.No.8916-PP/CL/Advt/1/2024-25 , Dt: 09-01-2025 సం/- సూపరింటెండింగ్ (కెజడ్), GHMC

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
10 జనవరి 2025
4
సంపాదకీయం
suryaeditpage@gmail.com

హిందీ భాష ఒక్క హిందుస్థాన్కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్(1,138 మిలియన్లు) తర్వాత అటుకులు మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీ భాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన "ప్రపంచ హిందీ మహాసభలు" పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏట 10 జనవరిన "ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుతోవడం ఆనవాయితీగా మారింది.

ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాష మాట్లాడడం, రచనలు, సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంత ర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం, సాహిత్య

## హిందీ భాష పరిమళ వ్యాప్తి !

వారసత్వాల పరిరక్షణ, విద్యాలయాల్లో హిందూ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ భాషకు అందాన్ని ఆదరణను తీసుకువచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించ చడం ఈ వేదికలో విధిగా జరగాలి. ప్రపంచ హిందీ దినం-2025 థీమ్గా "ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుక-హిందీ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీ కూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు.

సంస్కృత భాష నుండి జనించిన ఇండో-ఆర్యన్ భాషగానే కాకుండా ఇండో-యూరోపియన్ భాషగా కూడా హిందీ పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో, ముఖ్యంగా ఆంగ్ల భాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేక స్థానం ఇవ్వబడింది మన దేశంలో 345 మిలియన్ల ప్రజలు హిందీ మాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీ భాషలో సంభాషిస్తున్నారు. ఆసియా ఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా, ఫిజీ, మారి షస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీ విస్తరించడా క్రమంగా పెరుగుతున్నది. దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదు భాషగా కీర్తి ఉన్నది. ఉత్తర భారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు. 14 సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14 సెప్టెంబర్ రోజున "జాతీయ హిందీ దినం" కూడా ప్రతి ఏట నిర్వహించుకుంటున్నామని మరిచి పోరాదు.

హిందీ భాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం, హిందీ భాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం, సాంస్కృ తిక వినిమయ మాధ్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగం చానికి ప్రతి ఒక్క భాషాభిమానం కృషి చేయాలి. ప్రపంచ హిందీ దినం రోజున సాహితీ కార్యక్రమాలు, హిందీ భాష ఆధార పోటీలు, విద్యాబోధనలు, సాంస్కృ తిక వేడుకలు, ప్రచార మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉప యోగపడాలి.

# 'హమాస్ 'కు ఇక చుక్కలే

అమెరికా 47 వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరువాత గాజ లో పరిస్థితులు తీవ్ర రూపం దా ల్చనున్నాయి. ఎందుకంటే ట్రంప్ అనుకున్న పని చేస్తాడు. ముక్కు సూటి మనిషి. హమాస్ చెర లోనున్న పౌరులను తక్షణమే విడుదల చేయాలని, అందులో అమెరికా పౌరులు కూడా ఉన్నారని చెబుతూ, అమెరికా పౌరులకు ఏమైనా హాని జరిగితే తాము చేపట్టే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని, వెంటనే పౌరులను విడుదల చేయాలని హమాస్ కు హెచ్చరిక చేశారు. ఇప్పటికే బంది ఖానా లో ఉన్న కొంతమంది మరణించి ఉండొచ్చు అనే అనుమానం కూడా వెంటా డుతోంది. మిగిలిన పౌరులను సజీవంగా అప్పజెప్పాలని లేకపోతే పశ్చిమ ఆసియా రావణ కాష్టంగా మారుతుందని ట్రంప్ హెచ్చరిక చేశారు. ఫ్లోరిడా లో విలేకరుల సమావేశంలో ట్రంప్ వెలిబుచ్చిన అభిప్రాయం ఇది. దీనికి హమాస్ ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. బహుశా అది ఆత్మరక్షణలో పడి ఉంటుందని అనుమానం కలుగుతోంది. లేకపోతే బందీలను విడుదల చేసి ట్రంప్ తో జత కడుతుందా, ఫలితంగా ఇజ్రాయెల్ తో రాజీ మార్గం చేపడుతుందా అనేది త్వరలో తెలుస్తుంది. హమాస్ కనుక బందీలను విడుదల చేయక పోతే కొత్త చిక్కులు తప్పవు. ఈ లోగా ఇజ్రాయెల్ తో ఒక ఒప్పందం చేసుకుంటే మంచిది. లేదు కూడదు అని హమాస్ మొండిగా ముందుకు పోతే మాత్రం ట్రంప్ అనుకున్న పని చేస్తారు. ఇప్పుడున్న పరిస్థితులలో , గాజ లో నెలకొన్న దయనీయ సంఘటనలు హమాస్ కళ్ళు తెరిపిస్తాయా! అనే సందేహం వస్తున్నది. అక్కడ దుర్భర జీవనం పౌరులు అనుభవిస్తున్నారు. ఆహారం మాట దేవుడెరుగు కనీసం తాగడానికి మంచినీళ్ళు కూడా దొరకడం గగనమైంది. పసి పిల్లల ఆర్త నాదాలు చూడలేక తల్లులు గుండె తరుక్కు పోతోంది. నీళ్ళు లేక ఎంతో మంది మరణిస్తున్నారు అని తెలిస్తే అక్కడ ఎంతటి కరువు ఉందో అర్థమవుతుంది. వారికి సహాయం చేయడానికి వెళ్లిన బృందాన్ని కూడా ఇజ్రాయెల్ మట్టు పెట్టడం తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ ప్రకటన హమాస్ ను బెంబేలెత్తిస్తూ ఉంది. కనుక హమాస్ బేషాజాలకు పోకుండా పౌరులను విడుదల చేస్తే ముందు సంతోషించేది అమెరికానే. తరువాత ఇజ్రాయెల్ దాడి చేస్తే ఇజ్రాయెల్ కు, అమెరికాకు అల్టీ మేటం జారీ చేస్తుంది. అంత వరకు పరిస్థితి రాదు. ఎందుకంటే అమెరికా మాట, ఇజ్రాయెల్ వింటుంది. కొన్ని విషయాలలో వైరుధ్యాలు ఉన్నా అమెరికా మిత్రదేశం ఇజ్రాయెల్. కనుక హమాస్ పట్టుకున్న బందీలను విడుదల చేస్తే కథ సుఖా0తాం అవుతుంది. లేకపోతే హమాస్ కు చుక్కలే. అటువంటి పరిస్థితి రాకూడదని ఆశిద్దాం.

..... కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

# రాజకీయాలు కాదు...రాజనీతిజ్ఞుడు కావాలి

- రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న నాయకులు
- నేతల అవగాహన కరవై పర్మినెంట్ ప్రాజెక్టులు లేక అవస్థలు
- ఉపాధి కరువై వలసలు కే పరిమితమైన శ్రీకాకుళం
- రెండు సార్లు ఎంపీని చేసినా రామ్మోహన్నాయుడు నిర్లక్ష్యం చేసేసారనే విమర్శలు
- ఇప్పుడు కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిన జిల్లాపై ఏదీ శ్రద్ధ అని నిలదీతలు

**బిర్లంగి రామ్మోహన్**
**9441072911**



ఆయన ఎక్కడైనా మాట్లాడుతుంటే జిల్లాకి ఏదో చేసేసారని... ఎంతో చేసేసారని... ఇంకా ఏదో చేస్తారని అనుకుంటాం. ఆయన మాటలు అలా ఉంటాయి. మొదటిసారి గెలిచినప్పుడు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని జిల్లాలకు కేంద్ర సంస్థలు ఐన ఎయిమ్స్ , ఐఐటి, పెట్రో యూనివర్సిటీ లాంటి 26 సంస్థలు ఆయా జిల్లాల నాయకులు మంజూరు చేసుకున్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 2014-19 వరకు అధికారంలో ఉ మ్మడిగా ఉన్నప్పటికీ శ్రీకాకుళం జిల్లాకు మాత్రం కేంద్ర సంస్థలుని ఒక్కటి కూడా తెచ్చుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఆయనది. ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వంలో అధికారంలో ఉన్నారు కాబట్టి ఈసారైనా అధికసంఖ్యలో ఉపాధి కల్పించే పర్మనెంట్ ప్రాజెక్టు లాంటివి మన జిల్లాకి కేటాయించేలా కృషి చేసి అభివృద్ధికి చిరునామాగా జిల్లా మారాలి....ఇలా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో 7 రోడ్స్ జంక్షన్ దగ్గర గల గాంధీ పార్కులో ప్రతి రోజు కలిసే రిటైర్డు ఉద్యోగులు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గూర్చి మన జిల్లాకి ప్రాజెక్టుల కోసం ఇటీవల అనుకున్న మాటలివి. అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా అంటూ యువకుడిగా తండ్రి వారసత్వం ద్వారా రెండు సార్లు ఎంపీగా చేసిన రామ్మోహన్నాయుడు నిర్లక్ష్యం చేసేసారనే విమర్శలు ఉన్నాయి. రెండు సార్లు ఎంపీగా చేసిన కింజరాపు రామ్మోహన్ నాయుడు కేవలం పదవిని ఎంజాయ్ చేశారు తప్పా జిల్లాలో ఎటువంటి పర్మనెంట్ అభివృద్ధి చేయలేదనేది జగమెరిగిన సత్యం.కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం అభివృద్ధి కి ఖర్చు చేయలేని అసమర్ధునిగా మిగిలిపోయారు. ఊకదంపుడు ప్రసంగాలతో ప్రజలను మభ్యపెట్టడమే తప్ప జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేని జీరో ఎంపీగా పేరు పొందారనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఓవైపు మీడియాలో ప్రచారం, మరోవైపు పెళ్ళిళ్ళు ,పుట్టిన రోజులకి, పరామర్శలకి వెళుతూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ జిల్లా అభివృద్ధిని పూర్తిగా పక్క కు నెట్టేశారనే అపఖ్యాతి మూటగట్టుకున్నారనే విమర్శలుఉన్నాయి. వీటికి సమయం కేటాయిస్తే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి ఎక్కడ పెట్టగలరు? అనే భిన్నమైన వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేంద్ర మంత్రి పదవి చేపట్టాక కూడా ఇదే ధోరణి కొనసాగించడం ఎంత వరకు సమంజసం అనే వాదనలూ ఉన్నాయి.

జిల్లా కేంద్రంలో రామలక్ష్మణ కూడలి వద్ద బస్ షెల్టర్, అలాగే ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ముఖ ద్వారం పనులు లాంటివి చేసి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపీ లాడ్ నిధులతో అని పెద్ద అక్షరాలతో పేరు రాయించుకుంటే సరిపోదని ఇక్కడ గమనించాలి.

ఇక జిల్లాకి చెందిన ఏకైక మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కక్ష్య సాధింపు రాజకీయాలు, కమీషన్లు వంటి విమర్శలకు దూరంగా ఉ ం డి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమయం కేటాయించాలి. జిల్లాలో ముఖ్య ఆధారమైన వ్యవసాయ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలి.అంతే తప్ప బదిలీలతో ఉద్యోగులను పరుగులు పెట్టించడం కాదని గుర్తు పెట్టుకోవాలి.

శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం రాజకీయాలు కాకుండా రాజనీతజ్ఞత చూపాల్సిన తరుణం ఆసన్నమైంది. వాస్తవానికి రాజకీయాలు చేయా ల్సిన టైమ్ కాదు ఇది.ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచిపోయాయి. రానున్న నాలుగేళ్లు రాజనీతిజ్ఞత పైనే దృష్టి సారించాల్సిన అవసరం ఆవశ్యకత ఉంది. ఎప్పుడు రాజకీయాలే కాదు రాజనీతిజ్ఞుడు గా కూడా మన నాయకులను చెప్పుకోవచ్చు అనే విధంగా పనులు చేసి పేరు పొందే విధంగా ముందుకు సాగాలి.

జిల్లాలో అపారమైన అభివృద్ధి వనరులు ఉన్నాయి. ఓవైపు పొడవాటి తీరప్రాంతం మరోవైపు జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి మనకే సొంతం.మన ఉద్దానం కొబ్బరి పరి శ్రమలు, పలాస జీడి పరిశ్రమ లు, టెక్కలిలో గ్రానైట్ రంగం, పొందూరు ఖాదీ పరిశ్రమలు, ఆమ దాల వలసలో షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఇతర పరిశ్రమల రూపకల్పన తదితర అంశాలపై ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లు ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. నాగావళి, వంశధార నదులను అనుసంధానం చేసి శివారు ప్రాంతాలకు సాగునీరు అందజేసేలా కృ షి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది.విశాఖ నుంచి భువనేశ్వర్ వరకు కోస్టల్ కారిడార్ నిర్మాణానికి కృషి చేసి తద్వారా జిల్లాలో అన్ని రంగాలు అభివృద్ధి జరిగేలా కృషి చేయాలి.గిరిజనులకు మేలు కలిగేలా పాతపట్నం ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటుకు చొరవ తీసుకో వాలి. జిల్లాలో ప్రధాన రైళ్లు నిలిచేలా కృషి జరగాలి. వ్యవసాయ రంగం మరింత ఆదునిక పద్ధతులకు అనుగుణంగా అభివృద్ధి చేయ డమే కాకుండా వలసల నివారణ, ఉద్యోగ కల్పన, విద్యారంగం అభి వృద్ధికి మరింత కృషి చేసి ఓటు హక్కు ద్వారా గెలిపించిన జిల్లా ప్రజల రుణం తీర్చుకోవాలి.

గత ప్రభుత్వ 2019-2024 హయంలో శ్రీకాకుళం జిల్లాలో సుమారు రూ.4361.91 కోట్లతో మూలపేట పోర్టు, రూ.365.81 కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, మంచినీళ్లపేటలో రూ.11.95 కోట్ల రూపాయలతో జెట్టీ నిర్మాణం, పలాసలో రూ.85 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఉద్దానం ప్రాంతానికి మంచినీటి కోసం రూ.800 కోట్లతో వైఎస్సార్ సుజలధార పథకం, ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీలో రూ.131 కోట్ల తో భవనాలు, రూ.133 కోట్లతో వసతి భవ నాలు, అంబేద్కర్ యూనివ ర్సిటీ లో రూ.45 కోట్లతో భవనాలు, పెద్దపేట, నందిగాంలో రూ.20 కోట్లతో విత్తనోత్పత్తి కేంద్రాన్ని మం జూరు చేశారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొనసాగించి పూర్తి అయ్యేందుకు కృషి చేయాలి.

అభివృద్ధి పనులు, వివిధ పరిశ్రమల ఏర్పాటుకు , పెట్టుబడులకు ఆర్థిక వనరుల సేకరణకై ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ఉందని గుర్తుపెట్టుకోవాలి. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం మాత్రమే ఎమ్మెల్యేగా పనిచేస్తే సరిపోదని తెలుసుకోవాలి. నిధులు వరదలా మన జిల్లాకి కేటాయింపుకై తమదైన శైలిలో వాణి వినిపించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీ టికెట్ రాకపోయినా పర్వాలేదు మా ప్రాంతానికి ఈ మేలు చేయండి అని గొంతెత్తి పోరాటం చేసే స్ఫూర్తి ని కలిగి ఉండాలి.అధిక స్థాయిలో నిధులు తెచ్చేందుకు బరువు బాధ్యతలను ఎత్తుకోవాలి. జిల్లా కోసం అవసరమైతే రాజీనామాలకు వెనుకడుగు వేయకూడదు.తద్వారా గొప్ప రాజనీతజ్ఞులుగా చరిత్రలో నిలిచిపోవాలి.

# కాంగ్రెస్, బిజెపిల ముష్టి యుద్ధం

- ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు
- బిజెపి కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లను విసిరిన యూత్ కాంగ్రెస్ నేతలు
- గాంధీభవన్ కు ర్యాలీగా వెళ్లి ఫ్లెక్సీలు చించివేసిన బిజెపి శ్రేణులు
- ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు
- గాంధీభవన్ బిజెపి కార్యాలయం వద్ద హై టెన్షన్
- పోలీసులకు తప్పని తిప్పలు
- దాడులను ఖండించిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

ఎన్నికలకు ముందు రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు దాడులు ప్రతిదాడులు చేసుకునే నేపథ్యం పోయి పరుగు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకరి కార్యాలయాలపై మరొకరు దాడులకు తెగబడ్డారు. ఢిల్లీలో జరుగు తున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ బుగ్గల మాదిరిలా రోడ్లు వేయిస్తానని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆగ్రహానికి గురైన తెలంగాణ రాష్ట్ర యూత్ కాం గ్రెస్ నేతలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై రాళ్లు కోడిగుడ్లతో దాడి చేసి బీభత్సం సృష్టించారు. దీంతో భారతీయ జన తా పార్టీ శ్రేణులు సైతం ర్యాలీగా వెళ్లి గాంధీభవన్ ముందు బయట నుంచి అక్కడ ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య చిలికి చిలికి గాలివానగా మారి తీవ్ర ఉదృత పరిస్థితికి దారితీసింది. కాంగ్రెస్ బిజెపి కార్యాలయాలు నాంపల్లి లోనే ఉ ండడం ఇరువర్గాల కు చెందిన వారు దాడులకు దిగడంతో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఇటు బిజెపి అటు కాంగ్రెస్ నేతల దాడులు ప్రతి దాడుల మధ్య పోలీసులకు తలకు మించిన భారంగా పరిగణిం చింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర మత్రి నుండి మొదలు రాష్ట్ర మంత్రి వరకు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చలికాలం సైతం రాజకీయ వేడిని పుట్టించింది.

హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రమేష్ బిదురి వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించడంతో రెండు పార్టీల నాయకులు కొట్టు కున్నారు. హైదరాబాద్లోని నాంపల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకు లను అడ్డుకునే ప్రయత్నం చేశారు. బీజేపీ కార్యాలయంపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. దీంతో బీజేపీ నాయకులు కాంగ్రెస్ శ్రేణులపై తిరగబడటంతో కర్రలతో రెండు పార్టీల నాయకులు కొట్టుకున్నారు. ఈ దాడిలో బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఢిల్లీకి చెందిన బీజేపీ నేత రమేష్ బిదురి ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఢిల్లీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గలలా తయారుచేస్తామన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు. మరోవైపు ఆప్ నేత అతిషిపై కూడా రమేష్ బిదురి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రియాం క గాంధీపై చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు చెప్పారు. తాను అలా అని ఉండాల్సింది కాదన్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుం టున్నట్లు తెలిపారు. ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. వరుసగా నాలుగోసారి గెలిచేందుదకు ఆప్ ప్రయత్ని స్తుండగా.. కమలం జెండా ఎగరవేయాలని బీజేపీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సైతం అధికారం తమదే అంటోంది. తాజాగా బీజేపీ ప్రకటించిన ఢిల్లీ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో రమేష్ బిదురిని కాల్కాజీ నియోజకవర్గం నుంచి సీఎం అతిషిపై పోటీకి దింపింది. రమేష్ బిదురిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రక టించిన తర్వాత ఆయన వివాదస్పద వ్యాఖ్యలతో విమర్శలు ఎదు ర్కొంటున్నారు. ప్రియాంకగాంధీపై తాను చేసిన వ్యాఖ్యలపై విమ ర్శలు చేస్తున్నవాళ్లు.. గతంలో లాలు ప్రసాద్ యాదవ్ హేమమా లినిపై చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఏది ఏమైనా ఎన్నికల వేళ రమేష్ బిదురి వ్యాఖ్యలు వివాదస్పదం కావడంతో ఆయన ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. తెలంగాణలోని కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత గాంధీ భవన్ నుంచి నాంపల్లి బీజేపీ కార్యాలయానికి భారీగా చేరు కున్నారు. బీజేపీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈలోపు బీజేపీ శ్రేణులు ప్రతిఘటించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెల కొంది. కాంగ్రెస్ దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందిస్తూ బీజేపీ శ్రేణులపై దాడిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. తక్షణమే నింది తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ వారి దాడిని ఖండిస్తూ కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం. బీజేపీ కార్యాలయం ముం దు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యక ర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌ తిక దాడులకు తావు లేదు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్ష పూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయి. గతంలో సొంతపార్టీకి చెందిన ముఖ్యమంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొం తం. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అసమర్థ పాలనతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో.. అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడు తుందని విమర్శించారు. దాడులను ఆపకపోతే.. ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి.. మా కార్యకర్తలను గాయపరిచే విషయం ముఖ్యమంత్రికి తెలియకుండా జరగదు.

ఖబడ్దార్, అసహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే దేశంలో కాంగ్రెస్ కు ఉన్న కొద్దిపాటి నాయకులు తిరుగలేని పరిస్థితులు ఏర్పడుతాయి. రాష్ట్రంలో ఈ రక మైన దాడులతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభు త్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాను.మా సహ నాన్ని అసమర్థతగా భావించొద్దు. మేం హింసా రాజకీయాలను ప్రోత్సహించం. అలాగని మాపై దాడులు చేస్తే సహించం. ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే.. నిరసన తెలియజేయండి అంతే కాని.. కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం, రాళ్లు, కర్రలతో దాడికి దిగడంసరికాదు. తన వ్యాఖ్యలకు ఢిల్లీకి చెందిన మాజీ ఎంపీ రమేశ్ భిదూరీ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా అసహనంతో దాడులు చేయడం సరైనదేనా గతంలోనూ ప్రధానమంత్రి కి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక గాంధీ-నెహ్రూ కుటుంబ సభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవాడు, చాయ్ అమ్ముకు నే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో అవాక్కులు, చెవాక్కులు పేలారు. దీన్ని ఖండిస్తూ బీజేపీ ఎక్క డైనా దాడులు చేసిందా? ఈ వ్యాఖ్యలకు ఒక్కసారి కూడా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒక్క సారైనా క్షమాపణలు చెప్పారా? అలాంటి సంస్కారం కాంగ్రెస్ పార్టీకి లేదు. మేం దీనికి ప్రతిగా సమాధానం చెబితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు దేశంలో రోడ్లపై తిరగలేడు. కానీ ఇది మా సంస్కృతి కాదు. మీ సంస్కృతిని మార్చుకోండి. ఖబడ్దార్ అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కానీ దాడులు చేసుకోవడం గానీ సంస్కారం కాదనివ్యాఖ్యానించారు. ఎవరు దాడులు చేసినా ప్రభుత్వ చట్టం కింద అందరూ సమానులేనని చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు.

బీజేపీకి మహిళలంటే కనీస గౌరవం లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో విమర్శించారు. ఢిల్లీలోని కల్కాజీలో రోడ్ల గురించి చెబ్తూ ప్రియాంకా గాంధీని అవమానించేలా మాట్లాడిన బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరి చేసిన అంసదర్భ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 'దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది. ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి చూడండి. వారి గొప్పతనం ఏంటో మీకు తెలుస్తుంది. అలాంటి కుటుంబానికి చెందిన వ్యక్తుల గురించి సంస్కరహీనంగా మాట్లాడం ఎంత వరకు సమంజసమో బీజేపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రికార్డు మెజారిటీతో ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా ఎంపీపై అభ్యంతకర వ్యాఖ్యలు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. భారతీయ సమాజంలో మహిళలకు గొప్ప స్థానముంది. భారతీయ సంస్కృతిని పరిరక్షించేది తామే అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నాయకులు బిధూరి చేసిన వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతారు' అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు తీరు మార్చుకోవాలని... మీడియాలో ప్రచారం, సంచలనాల కోసం గాంధీ కుటుంబంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దంటూ హితవు పలికారు. ఒక మహిళను గౌరవించలేని బిధూరికి టిక్కెట్ ఎందుకిచ్చారో బీజేపీ అగ్రనేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులారా ఖబర్దార్ అని తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చా ఇంచార్జ్ మోమిన్ షబానా అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్య కర్తలు దాడి చేసిన విషయాన్ని ఆమె ఖండించారు. కాంగ్రెస్ నాయ కులు భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను తక్కువగా అంచనా వేస్తున్నారని అన్నారు. సిద్ధాంతాల కోసం కట్టుబడి పని చేసే భారతీయ జనతా పార్టీ సైనికులు ఆగ్రహిస్తే ఈ దేశ వ్యతిరే కులకు స్థానమే ఉండదు అన్నారు. ఎదుటివారిని గౌరవించే భారతీ-య జనతా పార్టీ కన్నెర్ర చేస్తే మీలాంటి వారికి మూలాలే ఉండవని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాడ్లు, కర్రలతో బిజెపి కార్యాలయా నికి వస్తున్నారనే సమాచారం తెలిసినా, దాడికి పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలం గా వ్యవహరిస్తున్నారని మోమిన్ షబానా మండిపడ్డారు. ప్రజాస్వా మ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు పాల్పడటం ప్రమాదకరమన్నారు. ఇలాంటి రాజకీయాలకు బిజెపి పూర్తి వ్యతిరేకమని తెలిపారు. బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. ఈ దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పూర్తిబాధ్యత వహించాలని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన వారిని గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగడం ఏ మాత్రం సరికాదని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించలేక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రభుత్వ అసమర్థ వైఖరిని, మోసపూరిత విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పోరాటం చేస్తున్న కారణం గానే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. హింసాత్మక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమాధికి గోతులు తవ్వుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, దౌడులు, దౌర్జన్యాలకు బీజేపీ కార్యకర్తలు భయపడరనేది గుర్తుపె ట్టుకో వాలని షబానా హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతి రేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చేంతవరకు బిజెపి మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని మోమిన్ షబానా స్పష్టం చేశారు. ఒక మహిళా నాయకురాలపై మాజీ ఎంపీ చేసిన ఘటనను కాంగ్రెస్ వాదులు ఖండిస్తుంటే భార తీయ జనతా పార్టీకి చెందిన మైనార్టీ సెల్ నాయకురాలు తెలంగాణ కాంగ్రెస్ నేతల్లారా ఖబర్దార్ అంటూ ఖండించడం రాజకీయ స్వార్థానికి నిదర్శనమా? మనం చేస్తే ఉప్పు వారు చేస్తే తప్పు అనడానికి ఆదర్శమా? అన్న విధంగా తయారైన ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులకు ప్రతి దాడులకు తావు లేకుండా వ్యవహరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# రెండో రోజూ నష్టాల్లో సూచీలు..

### సెన్సెక్స్ 528 పాయింట్లు, నిఫ్టీ 162 పాయింట్లు నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా అమెరికన్ డాలర్ రోజురోజుకూ బలపడుతుండడం, బాండ్ల రాబడి పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇది మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టంతో 78 వేల దిగువకు చేరగా. నిఫ్టీ సైతం 23,600 స్థాయిని కోల్పోయింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ గడిచిన రెండు సెషన్లలో దాదాపు రూ.7 లక్షల కోట్లు క్షీణించి రూ.435 లక్షల కోట్లకు పరిమితమైంది. సెన్సెక్స్ ఉదయం 78,206.21 పాయింట్ల (క్రితం ముగింపు 78,148.49) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది.

ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్ల నష్టోయిన సూచీ.. 77,542.92 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 528.28 పాయింట్ల నష్టంతో 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్ల నష్టంతో 23,526.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్టీ, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2682 డాలర్లకు చేరింది.

## 22న మొబైల్ ఏఐ అనుభవాలలో సామ్‌సంగ్ పెద్ద ఆవిష్కరణ




మరింత సహజమైన మరియు ఆకర్షణీయ మైన ఏఐ కోసం సిద్ధంగా ఉండండి. గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి పరిణామం రాబోతోంది మరియు ఇది మీరు ప్రతిరోజూ ప్రపంచంతో సంభాషించే విధానాన్ని మార్చబోతోంది. కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇప్పుడు మరియు భవిష్యత్తులో మొబైల్ ఏఐ అనుభవాల కోసం మరోసారి విప్లవాత్మక ఆవిష్కరణలను తీసుకురావటానికి సిద్ధమైనది. జనవరి 22న, సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో ఈ ఆవిష్కరణ కార్య క్రమంను నిర్వహిస్తుంది. మేము మొబైల్ ఏఐలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్క రిస్తున్నప్పుడు మాతో చేరండి ు ప్రీమియం గెలాక్సీ ఆవిష్కరణలు మీ జీవితం లోని ప్రతి క్షణంలో సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ కార్యక్ర మం Samsung.com/in, సామ్‌సంగ్ న్యూస్-రూమ్ ఇండియా మరియు సామ్‌సంగ్ యూట్యూబ్ ఛానెల్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

## ఎల్ అండ్ టీ కి మద్దతు ఇవ్వండి




ఎల్ అండ్ టీ లో, దేశ నిర్మాణం మా ఆదేశం యొక్క ప్రధాన అంశం. ఎనిమిది దశాబ్దాలుగా, మేము భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు మరియు సాంకేతిక సామర్థ్యాలను రూపొందిస్తున్నాము. ఇది భారతదేశం యొక్క దశాబ్దమని మేము విశ్వసిస్తున్నాము, ఇది సామూహిక అంకితభావం మరియు పురోగతిని నడపడానికి మరియు అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే మా భాగస్వామ్య దృక్పథాన్ని సాధించడానికి కృషిని కోరుతున్న సమయం. అసాధారణమైన ఫలితాలకు అసాధారణమైన కృషి అవసరమని నొక్కిచెబుతూ ఛైర్మన్ వ్యాఖ్యలు ఈ పెద్ద ఆశయాన్ని ప్రతిబింబిస్తాయి. ఎల్ అండ్ టీ లో, అభిరుచి, ఉద్దేశ్యం మరియు పనితీరు మమ్మల్ని ముందుకు నడిపించే సంస్కృతిని పెంపొందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు- ఎల్ అండ్ టీ ప్రతినిధి.

## శ్రీకాకుళంలో రాయలోక్ కొత్త స్టోర్



శ్రీకాకుళం 5: భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయలోక్ ఫర్నిచర్ శ్రీకాకుళంలో తన కొత్త స్టోర్ను ప్రారంభించడంతో ఆంధ్రప్రదేశ్లో తన ఉనికిని మరింత పటిష్టం చేసుకుంది. దీనితో, బ్రాండ్ దేశంలో ఆకట్టుకునే 172వ స్టోర్ ప్రారంభాన్ని సూచిస్తుంది. రాయలోక్ ఇన్కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం గౌరవనీయమైన సమ క్షంలో ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. మధన్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ఓక్ లిమిటెడ్బీ మరియు శ్రీకాకుళం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్. ఈ విస్తరణ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ సొల్యూషన్స్ అందించడానికి రాయలోక్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. గ్రాండ్ లాంచ్ ఈవెంట్లో రాయలోక్ బృందం నుండి అతిథులు కూడా పాల్గొన్నారు, ఇందులో రాయలోక్ ఫ్రాంఛైజ్ హెడ్ మిస్టర్ కిరణ్ ఛబారియా ఉన్నారుబీ . తమ్మయ్య కొటేరా, హెడ్ - వీఎం- ఎన్ఎస్ఓ ఆఫ్ రాయలోక్బీ మరియు కెపి వినోద్, స్టేట్ హెడ్ ఆఫ్ రాయలోక్ కొన్నింటిని పేర్కొనండి.

ఆవిష్కరణ కార్యక్రమంలో రాయలోక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "భారతదేశంలో మా 172వ స్టోర్ మరియు ఆంధ్రప్రదేశ్లో 14వ స్టోర్ను ప్రారంభించడం మాకు గర్వకారణం. శ్రీకాకుళం స్టోర్ దేశవ్యాప్తంగా మా విస్తరణ ప్రణాళికను మరింత పటిష్టం చేస్తుంది. ఇది మా విలువైన కస్టమర్లకు సరసమైన ధరలకు అత్యుత్తమ నాణ్యత గల ఫర్నిచర్ను అందించడానికి రాయలోక్ అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఫ్రాంచైజీ యజమానులకు నా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను, ఎందుకంటే మేము కస్టమర్లకు సేవలందిస్తున్నామని మరియు వారి కలల గృహాలను పూర్తి చేయడానికి అనువైన భాగాలను కనుగొనడంలో వారికి సహాయం చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నామన్నారు.

# తయారీ టెక్నాలజీ ప్రావీణ్య ప్రదర్శన ఐఎంటెక్స్ 2025

### 23 దేశాల నుండి 1,100 కి పైగా ప్రదర్శకులు

IMTEX 2025
BIEC, Bengaluru on 23rd to 29th January 2025

బెంగళూరు, భారత్ - భారతదేశంలో తయారీ వ్యవస్థ ప్రాముఖ్యమైన అభివృద్ధిని అనుభవిస్తోంది, ఇది భవిష్యత్తును ఆకృతులు చేస్తున్న అధునాతన సాంకేతికతలతో ప్రయోజనకరంగా ఉంది. ఐఎంటెక్స్ 2025, టూల్ఎక్ 2025 మరియు డిజిటల్ తయారీ 2025, 23 నుంచి 29 జనవరి 2025 వరకు బెంగళూరు ఇంటర్నేషనల్ ఎక్సిబిషన్ సెంటర్ ) లో జరగనుంది. ఈ కార్యక్రమ పరిశ్రమ నాయకులు మరియు అభిరుచి గల వారికోసం అత్యుత్తమ వేదికను అందిస్తుంది, అక్కడ వారు మెషీన్ టూల్ పరిశ్రమలోని తాజా అభివృద్ధులను అనుభవించగలరు.

90,000 చదరపు మీటర్ల ప్రదర్శన స్థలంతో 8 హాళ్లలోఐఎంటెక్స్ 2025, ఇప్పుడు వరకు అత్యంత పెద్ద ఆవృతిగా ఉండబోతుంది. ఈ ప్రదర్శన 23 దేశాల నుండి 1,100కి పైగా ప్రదర్శకులను అందిస్తుంది, వారు మెషీన్ల ప్రత్యక్ష ప్రదర్శనలను, కొత్త ఉత్పత్తి లాంచ్లను మరియు మెషీన్ టూల్స్ మరియు డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్కు సంబంధించిన సాంకేతిక ప్రదర్శనలను ప్రదర్శిస్తారు. జర్మనీ, ఇటలీ, జపాన్, కొరియా, స్పెయిన్, తైవాన్ మరియు అమెరికా వంటి దేశాలు వారి సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రత్యేక పెవిలియన్లతో పాల్గొంటున్నాయి.

# ప్రధాన ట్రంక్ మార్గాల్లో ట్రక్కు అద్దెలు డిసెంబర్ 2024లో అదే జోరు

### శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్

జనవరి 2025లో మహా కుంభమేళా కోసం సన్నాహాలు చేస్తున్న కారణంగా, ప్రయాగ్రాజ్ ప్రాంతంలో ట్రెక్కింగ్ కార్యకలాపాలు 30%-%40% మేర గణనీయంగా పెరిగాయి. శీతాకాలపు చలి తీవ్రతతో పాటు వినియోగంలో మంద గమనం కారణంగా లాజిస్టిక్స్ కార్యకలాపాలు తగ్గడంతో డిసెంబర్ 2024లో కూడా భారత దేశంలోని చాలా ట్రంక్ మార్గాల్లో ట్రక్ అద్దెలు ఎప్పటిలాగే ఉన్నాయి. డిసెంబర్ 2024లో నెల-తర్వాత-నెల ప్రాతిపదికన కోల్కతా-గౌహతి-కోల్కతా మరియు ముంబై-చెన్నై- ముంబై లాంటి కొన్ని ట్రంక్ మార్గాల్లో వరుసగా 1.5% మరియు 1.3% పెరుగుదల కనిపించినప్పటికీ, కీలకమైన ఢిల్లీ- ముంబై-ఢిల్లీ మార్గంలో 0.7% తగ్గుదల నమోదైంది. ప్రయాగ్రాజ్ ప్రాంతంలో డిసెంబర్లో ట్రెక్కింగ్ కార్యకలాపాలు 30-40% పెరిగాయి. 2025లో జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగబోయే మహా కుంభమేళా కోసం సన్నాహాలు ఊపందుకోవడమే ఇందుకు కారణం. అయితే, కుంభ మేళా జరిగే 45 రోజుల పాటు నగరంలోకి ట్రక్కుల ప్రవేశం మీద ఆంక్షల వల్ల ఈ వాహనాలు ప్రయాగ్జోకి వెళ్లి, రావడం మీద నియంత్రణ కారణంగా, ట్రక్కు అద్దెల మీద స్వల్పంగా ప్రభావం ఉండవచ్చు. ఎన్సిఆర్ ప్రాంతంలోకి బిఎస్3 మరియు బిఎస్4 డీజిల్ వాహనాల ప్రవేశం మీద నిషేధం కొనసాగుతుండడమనేది ఆ ప్రాంతంలోని ట్రక్కుదారులకు సవాళ్లు విసురుతూనే ఉంది. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై ఎస్ చక్రవర్తి మాట్లాడుతూ, "డిసెంబర్ 2024 అనేది భారతదేశపు ట్రక్కింగ్ మరియు మొబిలిటీ రంగంలో చలనం లేని కాలంగానే మిగిలింది. ప్రధాన ట్రంక్ మార్గాల్లో ట్రక్కు అద్దెలు స్థిరంగానే ఉన్నప్పటికీ, వాహనాల ఆక్యుపెన్సీ స్థాయిల్లో తగ్గుదల నమోదైంది. ప్రయాగ్జో మహా కుంభమేళా జరగనున్న కారణంగా, ఆ ప్రాంతానికి ట్రక్కుల కోసం డిమాండ్ పెరుగుతోంది. అయితే అక్కడ ఆ కార్యక్రమం జరిగే సమయంలో ఫిబ్రవరి 26, 2025 వరకు ట్రక్కుల మీద పరిమితులు సైతం తీవ్రమయ్యాయి.

అయితే, రబీ పంట కాలం మరియు మౌలిక సదు-పాయాల అభివృద్ధి పెరుగుదలతో వ్యవసాయ ట్రాక్టర్లు మరియు మట్టి పనికి ఉపయోగించే పరికరాల అమ్మకాల్లో వృద్ధి కనిపించింది.

డిసెంబర్ 2023తో పోల్చితే ఈ డిసెంబర్ సెలవుల సీజన్లో ఫాస్ట్యాగ్ లావాదేవీల్లో 10% పెరుగుదల మరియు లావాదేవీ విలువలో 13% వృద్ధి నమోదైంది. సెలవుల సీజన్లో రోడ్డు ప్రయాణా లు పెరిగిన విషయాన్ని ఇది సూచిస్తోంది. డిసెంబర్ 2024 సంవత్సరం తర్వాత-సంవత్సరం వై ఓ వై లో పెట్రోల్ డీజిల్ ఇంధన వినియోగం వరుసగా 11% మరియు 6% పెరిగింది. ఏప్రిల్-డిసెంబర్ 2024 మధ్య కాలంలో ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో 11% సంచిత పెరుగుదల నమోదు కాగా, అదే కాలానికి మోటారు కార్ల అమ్మకాలు స్వల్పంగా 0.1% తగ్గాయి.. భారతదేశంలోని ప్రధాన నౌకాశ్రయాల్లో బల్క్ కార్గో నిర్వహణలో నెల-తర్వాత- నెల 7% సంవత్సరం-తర్వాత-సంవత్సరం 3% పెరుగుదల నమోదైంది. అదేసమయంలో, కంటైనర్ కార్గో విషయంలో డిసెంబర్ 2024లో నెల- తర్వాత-నెల 12% మరియు సంవత్సరం-తర్వాత-సంవత్సరం 16% పెరుగుదల నమోదైంది.

# అత్యధిక అమ్మకాలు సాధించిన మెర్సిడిస్-బెంజ్




ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంత అత్యధిక అమ్మకాలు సాధించింది. మెర్సిడెస్ బెంజ్ 2024 జనవరి-డిసెంబర్ అమ్మకాల నివేదికను తాజాగా వెల్లడించింది. భారత మార్కెట్లో 'మోస్ట్ డిజైరబుల్' లగ్జరీ కార్ బ్రాండుగా త్రీ-పాయింట్ స్టార్ సాధించింది. 2024 జనవరి-డిసెంబర్ మధ్య 19,565 బెంజ్ కార్లు అమ్ముడయ్యాయి. మార్కెట్లో అనేక ప్రతికూల సవాళ్లు ఉన్నా కూడా.. 12.4% బలమైన వృద్ధిరేటు సాధించింది.

మెర్సిడెస్ బెంజ్ 1994 నుంచి భారతదేశంలో 2,00,000 లగ్జరీ కార్లతో 'మోస్ట్ డిజైరబుల్' లగ్జరీ కార్ బ్రాండ్ గా ఉంది.

గత 1,00,000 యూనిట్లు కేవలం ఆరేళ్లలోనే (2019-2024) వచ్చాయి, ఇది మెర్సిడెస్ బెంజ్ కారును సొంతం చేసుకోవాలని భారతీయుల్లో పెరుగుతున్న ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది. సాటిలేని కస్టమర్ అనుభవాలు, కొత్త ఉత్పత్తి ఆవిష్కరణ, కస్టమర్ సర్వీస్, బీఈవీ ఛార్జింగ్ కోసం మెరుగైన లగ్జరీ నెట్వర్క్ రీచ్ మీద దృష్టి సారించి భారతదేశంలో మెర్సిడెస్ బెంజ్ వ్యూహంగా "డిజైర్ టు ఎక్సీడ్" కొనసాగుతోంది.

ఈ సందర్భంగా మెర్సిడిస్ బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సంతోష్ అయ్యర్ మాట్లాడుతూ, "మెర్సిడెస్ బెంజ్ భారతదేశ చరిత్రలోనే అత్యుత్తమ అమ్మకాలు సాధించింది. భారత మార్కెట్లో తన అసమాన ఆకాంక్షను నొక్కి చెబుతుంది. ఈ చరిత్రాత్మక అమ్మకాల విజయం ఆకర్షణీయమైన పోర్ట్ఫోలియో, విభిన్నమైన సేవ, ఇబ్బంది లేని యాజమాన్యం, క్యూరేటెడ్ కస్టమర్ అనుభవాలు, ఫైనాన్స్ అందుబాటును సులభతరం చేయడం, మా కస్టమర్ల ఆకాంక్షలను నెరవేర్చడం వల్లే సాధ్యమైంది. కస్టమర్ల నమ్మకాన్ని, విశ్వసనీయతను నిలుపుకుంటూ, మార్కెట్ లాభాలను ఏకీకృతం చేసి, 2025 లో ఈ వృద్ధిని కొనసాగించగలమని మేము విశ్వసిస్తున్నాము. మా ఫ్రాంచైజ్ భాగస్వాములతో కలిసి, భవిష్యత్తు వృద్ధి సామర్థ్యం కలిగిన కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నప్పుడు, మా ప్రస్తుత నెట్ వర్క్ లగ్జరీ మార్పును మేము కొనసాగిస్తాం" అని చెప్పారు.


# కొత్త గ్రోత్ సెట్ చేసిన ఇండియన్ హోటల్స్ కంపెనీ




ముంబై : భారతదేశంలోని అతిపెద్ద ఆతిథ్య సంస్థ ఇండియన్ హోటల్స్ కంపెనీ , 2024లో 85 సంతకాలు మరియు 40 ఓపెనింగ్లతో కొత్త గ్రోత్ బెంచ్మార్కును సెట్ చేసింది, దాని పోర్ట్ఫోలియోను 123 హోటళ్లతో కూడిన పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న 360 హోటళ్లకు తీసుకువెళ్లింది.

శ్రీమతి సుమా వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ - రియల్ ఎస్టేట్ & డెవలప్మెంట్, ఇండియన్ హోటల్స్ కంపెనీ, "ఈ రికార్డు వృద్ధి పనితీరు బ్రాండ్స్కేప్ యొక్క నిరంతర విస్తరణకు కారణమని చెప్పారు. ఇండియన్ హోటల్స్ కంపెనీ రీ-ఇమాజిన్డ్ గేట్వే, ఉన్నత స్థాయి విభాగంలో పూర్తి-సేవ హోటల్ ఆఫర్ను ప్రారంభించింది, ట్రీ ఆఫ్ లైఫ్ బ్రాండ్ హోల్డింగ్ కంపెనీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసింది, బోటిక్ విశ్రాంతి సమర్పణను జోడించి, ది క్లారిడ్జెస్ కోసం బ్రాండ్ లైసెన్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది, దీని నిర్వహణతో ప్రారంభించబడింది. ఇండియన్ హోటల్స్ కంపెనీ లగ్జరీ పోర్ట్ఫోలియోను విస్తరిస్తున్న న్యూఢిల్లీలోని బ్రాండ్ ల్యాండ్మార్క్ హోటల్. ఇండియన్ హోటల్స్ కంపెనీ యాక్సిలరేట్ 2030 వ్యూహానికి అ నుగుణంగా, వృద్ధి మూలధన కాంతిపై దృష్టి సారించడం కొనసాగుతుంది, ఇది సంవత్సరపు సంతకాలలో 75% వాటాను కలిగి ఉంది. అన్నారు.

## 16న ప్రత్యేకంగా సోనీ లివ్‌లో 'పానీ'




మీకు తెలిసిందనుకున్నదంతా అబద్ధమైతే? జోజు జార్జ్ తొలిసారిగా దర్శకత్వం వహించిన చిత్రం, పానీ, ఒక సంఘటన సాధారణ జీవితాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది, దాచిన రహస్యాలను బహిర్గతం చేస్తుంది, విధేయతలను పరీక్షిస్తుంది మరియు వారి లోతైన భయాలను ఎదుర్కొనేందుకు అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను గ్రిప్పింగ్ జర్నీలో తీసుకువెళుతుంది. నీడల నుండి నిజం బయటపడుతుందా లేదా దాని ని బహిర్గతం చేసే సమయంలో వారు ప్రియ-ంమైన వారిని దూరం చేస్తుందా? థియేటర్లలో విజయవంతమైన తర్వాత, పానీ ఇప్పుడు జనవరి 16 నుండి ప్రత్యేకంగా సోనీ లివం లో ప్రదర్శించబడుతుంది. ఒటిటిలో విడుదల చేయడం గురించి మాట్లాడుతూ, జోజు జార్జ్ ఇలా అన్నారు, "పానీ దాగి ఉన్న నిజాలను వెలికి తీయడానికి మించినదిబీ ఇది వాటిని బహిర్గతం చేయడానికి అయ్యే భారీ ఖర్చును అన్వేషించడం గురించి. ఇది కుటుంబం, విధేయత, న్యాయం మరియు ప్రతీకారానికి సంబంధించినది, ఇక్కడ ప్రతి నిర్ణయానికి భారీగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ చిత్రం యాక్షన్ థ్రిల్లర్ మాత్రమే కాదు, మానవ మనస్తత్వాన్ని లోతుగా ప్రతిబింబిస్తుంది. థియేటర్లలో ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన తర్వాత, పానీ ఇప్పుడు సోనీ లివ్ ద్వారా మరింత విస్తృత ప్రేక్షకులను చేరుకుంటుందని, ఈ భావోద్వేగ ప్రయాణాన్ని ప్రతిచోటా ప్రేక్షకులకు అందిస్తుందని మేము సంతోషిస్తున్నామన్నారు. దర్శకుడు, రచయిత మరియు నటుడి పాత్రలను పోషిస్తున్న జోజు జార్జ్ తో పాటు, సాగర్ సూర్య, జునైజ్ విపి ., బాబీ కురియన్, అభినయ, అభయ హిరణ్మయి, సీమా, చాందిని శ్రీధరన్, ప్రశాంత్ అలెగ్జాండర్, సుజిత్ శంకర్ మరియు రినోష్ జార్జ్ లతో సహా ఆకట్టుకునే సమిష్టి తారాగణం కీలక పాత్రలలో నటించింది. ఈ చిత్రాన్ని స్టూడియోస్ పతాకంపై . రియాజ్ ఆడమ్, సిజో వడక్కన్ నిర్మించగా, వేణు , జింటో జార్జ్ సినిమాటోగ్రఫీ అందించారు.

## దేశంలో విస్తరిస్తున్న ఫెడెక్స్ ఇంటర్నేషనల్ కనెక్ట్ ప్లస్



ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్టేషన్ కంపెనీ అయిన ఫెడరల్ ఎక్స్ప్రెస్ కార్పొరేషన్ ("ఫెడెక్స్") భారతదేశంలో ఫెడెక్స్ ఇంటర్నేషనల్ కనెక్ట్ ప్లస్ (ఎఫ్.ఐ.సి.పి.) తన పరిధిని మరింత విస్తరించింది, ఇప్పుడు కస్టమర్లను ఆసియా, అమెరికా మరియు యూరప్ అంతటా అనేక గమ్యస్థానాలకు కనెక్ట్ చేస్తోంది. ఈ తక్కువ ఖర్చుతో కూడుకున్న, ప్రతిరోజు ఖచ్చితంగా నిర్వహించబడు అంతర్జాతీయ షిప్పింగ్ సొల్యూషన్ 3-4 వ్యాపార రోజులలోపు క్రాస్ బార్డర్ ఇ-కామర్స్ షిప్మెంట్లను బట్వాడా చేయడానికి రూపొందించబడిందిలి. 2030 నాటికెల్లా, 325 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడి, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ రంగానికి సాధికారత కల్పించడం ఫెడెక్స్ లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఏడు సంవత్సరాల్లో దాదాపు 17 బిలియన్ల షిప్మెంట్లను నిర్వహించగలరని అంచనా వేయబడిన, థర్డ్-పార్టీ లాజిస్టిక్స్తో, ఆధారపడదగిన, అనువైన మరియు సరసమైన అంతర్జాతీయ షిప్పింగ్ ఎప్పుడూ అవసరం లేకపోయి ఉండినది. ఎఫ్.ఐ.సి.పి. క్రాస్-బోర్డర్ లాజిస్టిక్స్ను సరళీకృతం చేయడం ద్వారా మరియు సౌకర్యవంతమైన డెలివరీ ఎంపికలతో కస్టమర్ సంతృప్తిని పెంచడం ద్వారా ఈ డిమాండ్ను పూరిస్తుంది.

"ఇ-కామర్స్, క్రాస్-బోర్డర్ వాణిజ్యాన్ని వేగవంతం చేస్తోంది మరియు వ్యాపారాలకు వేగం మరియు వశ్యతను రాజీ పడకుండా విస్తరించే స్మార్ట్, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలు అవసరం," అని, మార్కెటింగ్ మరియు ఎయిర్ నెట్వర్క్ వైస్ ప్రెసిడెంట్, ఎం.ఇ.ఐ.ఎస్.ఎ., ఫెడెక్స్, శ్రీ నితిన్ నవనీత్ తాటివాలా అన్నారు. ఆయన కొనసాగిస్తూ, "భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ ల్యాండ్స్కేప్ కోసం సమర్థవంతమైన, క్రియాశీలకమైన సరఫరా గొలుసు పరిష్కారాలను రూపొందించడంపై మా దృష్టి ఉంది. మా అధునాతన భౌతిక మరియు డిజిటల్ నెట్వర్క్ను కలపడం ద్వారా, మా కస్టమర్లకు-ముఖ్యంగా నేటి పోటీ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని పెంచే చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు మెరుగైన సేవలందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు.

## తెలంగాణలో విస్తరించనున్న కామధేను

హైదరాబాద్ : రిటైల్‌లో బ్రాండెడ్ టిఎంటి బార్‌ల యొక్క భారతదేశపు అతిపెద్ద తయారీదారు మరియు విక్రయదారు కామధేను లిమిటెడ్, ఇటీవలి కాలంలో తెలంగాణలో తన ప్రీమియం బ్రాండెడ్ టిఎమ్‌టి బార్ 'కామధేను ఎన్ఎక్స్టి'కి విపరీతమైన డిమాండ్‌ను చూసిందని గర్వంగా ప్రకటించింది. ఈ డిమాండ్‌ను తీర్చడానికి తన వ్యాపార వ్యూహాన్ని సమలేఖనం చేస్తూ, కామధేను తన ప్రీమియం బ్రాండ్ 'కామధేను ' ఉత్పత్తి సామర్థ్యాన్ని ఒక సంవత్సరంలో 20% మేర తదుపరి తరం హై-ఎండ్ ఇంటర్‌లాక్ స్టీల్ టిఎంటి బార్‌ను విస్తరిస్తుంది. రాబోయే సంవత్సరంలో తన ఛానెల్ పార్టనర్ నెట్‌వర్క్‌ని పెంచాలని కంపెనీ ప్లాన్ చేసింది. కంపెనీ వృద్ధి ప్రయాణం మరియు వ్యాపార ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ, కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ, "తెలంగాణలో మా ప్రీమియం టిఎంటి బార్ 'కామధేను 'కి పెరుగుతున్న డిమాండ్‌ను చూసి మేము సంతోషిస్తున్నాము. ఈ పెరుగుదల మార్కెట్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. మా ఉత్పత్తుల నాణ్యత మరియు విశ్వసనీయతలో మా ఉత్పత్తి సామర్థ్యం మరియు ఛానెల్ భాగస్వామి నెట్‌వర్క్ యొక్క విస్తరణ పెరుగుతున్న అవసరాలను తీర్చడంలో మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది మా కస్టమర్లు కామధేను లిమిటెడ్ ఆవిష్కరణ మరియు కస్టమర్ సంతృప్తికి అంకితం చేయబడిందన్నారు. """"కామధేను అనేది కామధేనులో ఉత్పత్తి అభివృద్ధిలో అధునాతన పరిశోధన మరియు ఆవిష్కరణల ఫలితంగా ఉంది, ఇది ప్రపంచ స్థాయి ప్రమాణాన్ని ప్రదర్శిస్తుంది. ఆకట్టుకునే 2.5 రెట్లు బలమైన కాంక్రీట్-స్టీల్ ఇంటర్‌లాక్‌తో, కామధేను ఆధునిక ఇంజనీర్ల డిమాండ్‌లకు అనుగుణంగా సంపూర్ణంగా రూపొందించబడిన లక్షణాలను కలిగి ఉంది. ఉపబల నిర్మాణాలు మరియు వినూత్న నిర్మాణ నమూనాలు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలను తీర్చే అసాధారణమైన ఉత్పత్తులను రూపొందించడానికి అంకితం చేయబడింది,

### గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కోసం

# ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ - సంహిత- సిజిఎఫ్ భాగస్వామ్యం




హైదరాబాద్ :ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ( ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, సంహిత-సిజిఎఫ్ సహకారంతో, విజయవంతమైనట్లు గర్వంగా ప్రకటించింది 2023-2024 కాలానికి దాని పైలట్ ఉమెన్స్ ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను పూర్తి చేయడం. గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ మూడు నెలల కార్యక్రమం ఐదు రాష్ట్రాల్లో 500 మంది ఔత్సాహిక వ్యాపారవేత్తలకు శిక్షణ ఇచ్చింది: మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర. కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో, ఉత్తరాఖండ్లోని ఏడు బ్లాకుల్లో 550 మంది మహిళలతో కూడిన ప్రస్తుత బృందం శిక్షణ పొందుతోంది.

జాయింట్ ఇనిషియేటివ్గా అభివృద్ధి చేయబడిన, బెస్పోక్ ప్రోగ్రామ్లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ద్వారా ఆన్లైన్ మాడ్యూల్స్ ఉన్నాయి, అవసరమైన వ్యాపార ప్రాథమిక అంశాలపై దృష్టి సారిస్తుంది, సంహిత- సిజిఎఫ్ ద్వారా మెంటర్షిప్ మాడ్యూల్స్తో పాటు, హైబ్రిడ్ ఫార్మాట్లో పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమం సామాజిక-ఆర్థిక సవాళ్లను పరిష్కరిస్తుంది మరియు వ్యాపార కార్యకలాపాలతో గృహ బాధ్యతలను సమతుల్యం చేసుకునేందుకు వీలు కల్పిస్తూ, వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మహిళలకు అధికారం ఇస్తుంది. సమర్థవంతంగా. పాల్గొనేవారు వ్యాపార అభివృద్ధి శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత వర్క్షాప్లు, మార్కెటింగ్ వ్యూహాలు మరియు డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధిలో నిమగ్నమై ఉన్నారు. అదనంగా, వారు మెంటార్షిప్ మరియు నెట్వర్కింగ్ అవకాశాల నుండి ప్రయోజనం పొందుతారు, ఇవి సమగ్రమైనవి కార్యక్రమం. మొదటి బృందం గణనీయమైన విజయాన్ని ప్రదర్శించింది, పాల్గొనేవారిలో ఎక్కువ మంది వ్యవస్థాపక వెంచర్లు లేదా జీవనోపాధి అవకాశాలను పొందడం ప్రారంభించారు.

ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ అండ్ డిజిటల్ లెర్నింగ్, ఐఎస్బి ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుజాత కుమారస్వామి మాట్లాడుతూ "సంహిత-సిజిఎఫ్తో ఈ భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించేందుకు మరియు విజయవంతమైన వ్యాపారాలను నిర్మించడానికి మరియు నిలబెట్టడానికి అవసరమైన జ్ఞానం మరియు అంతర్దృష్టులను అందించడానికి ఒక ముఖ్యమైన అడుగు సూచిస్తుంది. మేము ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. మరియు సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు మార్గదర్శకత్వం, శిక్షణ మరియు వనరుల మద్దతును అందించడం ద్వారా ఐఎస్బి లో బోధనా నైపుణ్యాన్ని సులభతరం చేయండి అని అన్నారు.

# 10% మేర తగ్గనున్న వరి, గోధుమల దిగుబడి

న్యూఢిల్లీ : వాతావరణ మార్పుల ( కారణంగా భారత్లో వరి, గోధుమ దిగుబడులు 6-10 శాతం తగ్గిపోయే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. లక్షలాది మందికి ఆహార భద్రతపై ఇది ప్రభావం చూపనుందన్నారు. మరోవైపు తీర ప్రాంతాల్లో సముద్ర జలాలు వేడెక్కుతున్నాయని, దీంతో చేపలు తీరం నుంచి దూరంగా వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. ఫలితంగా చేపల వేటపైనా వాతావరణ మార్పులు తీవ్రంగా ఉంటుందన్నారు."వాతావరణ మార్పులతో వరి, గోధుమ ఉత్పత్తులు 6 నుంచి 10శాతం తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇది రైతులు, ఆహార భద్రతపై గణనీయమైన ప్రభావం చూపిస్తుంది" అని డీజీ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. భూతాపం ప్రభావం కూడా ఉందన్నారు. దీంతో హిమాలయాలతోపాటు దిగువన మైదానాల్లో నివసిస్తున్న కోట్లాది మంది నీటి కొరతతో ఇబ్బందిపడుతారని భూశాస్త్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ ఆందోళన వ్యక్తంచేశారు. వాతావరణ మార్పుల ప్రభావంపై మృత్యుంజయ్, రవిచంద్రన్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక అంశాలు వెల్లడించారు. "మనుషుల మాదిరిగానే చేపలు కూడా చల్లని నీటికి ప్రాధాన్యం ఇస్తాయి. సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్ది అవి తీరం నుంచి దూరంగా వెళ్లిపోతాయి. ఈ పరిణామం చేపల వేటపై, దానిపై ఆధారపడిన వారిపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది" అని రవిచంద్రన్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల్లో అస్థిరత కారణంగా వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. తక్కువ విస్తీర్ణంలో, స్వల్ప వ్యవధిలోనే అనేక వాతావరణ సంఘటనలు ఏర్పడుతున్నాయన్నారు. భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గుతుందన్న ఆయన.. భారత్, చైనా దేశాల్లో కోట్లాది మందికి ఇది ఆందోళనకర అంశమన్నారు.

140కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్లో వరి, గోధుమలు ప్రధాన ఆహారం. సగానికిపైగా పౌరులకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఈ ఆహార ధాన్యాలు చౌక ధరలో లభిస్తున్నాయి. దేశంలో 2023-24లో గోధుమ ఉత్పత్తి 113.9 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది ప్రపంచ ఉత్పత్తిలో 14శాతం. వరి ఉత్పత్తి 137 మిలియన్ టన్నులు. అయితే, నేషనల్ ఇన్నోవేషన్స్ ఇన్ క్లైమేట్ రెసిలియంట్ అగ్రికల్చర్ ప్రకారం, 2100 నాటికి గోధుమ దిగుబడిలో 6-25శాతం తగ్గుదల కనిపించే అవకాశముంది. వరి దిగుబడి 2050నాటికి 7శాతం, 2080నాటికి 10శాతం తగ్గుతుందని అంచనా వేసింది.

# భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉంది

- రష్యా, ఇజ్రాయెల్ కు మోదీ సందేశం
- అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు ఛాన్స్ ఉన్నా.. బౌద్ధం స్వీకరించారు..
- భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం

భువనేశ్వర్ : మానవుడి భవిష్యత్తు యుద్ధంలో లేదని.. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నేడు ఒడిశాలోని భువనేశ్వర్లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. "భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం. విదేశాల్లో జీవించేవారు భారత్కు రాయబారులుగా నేను చూస్తాను. భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది. భారత్ స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసులు కూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి. భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్కు 'విశ్వబంధు'గా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి" అని ప్రధాని మోదీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు. ఈసందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు.

రష్యా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా భవిష్యత్తు యుద్ధంలో కాదని.. బుద్ధుడిలో ఉందని పేర్కొన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా.. బౌద్ధం స్వీకరించారని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మోదీ 'ప్రవాసి భారతీయ ఎక్స్ప్రెస్' రైలును భువనేశ్వర్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్చరణ్ మాఝీ తదితరులు పాల్గొన్నారు.




# 'మెక్సికన్ అమెరికా' అని పిలిస్తే పోలా..

- ట్రంప్ న కు మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా చురక
- ట్రంప్ విలీనం వ్యాఖ్యలకు ఆమె గట్టిగా కౌంటర్



వాషింగ్టన్: అగ్రరాజ్య అధ్యక్ష బాధ్యతలను రెండోసారి చేపట్టేందుకు సిద్ధమవుతున్న డొనాల్డ్ ట్రంప్.. ప్రమాణస్వీకారానికి ముందే పొరుగు దేశాలతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడా, గ్రీన్లాండ్, పనామా కాలువలను విలీనం చేసుకుంటామన్న ట్రంప్ .. గల్ఫ్ ఆఫ్ మెక్సికోను 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తానని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్బామ్ స్పందిస్తూ.. అమెరికాకు కాబోయే అధ్యక్షుడికి గట్టి కౌంటర్ ఇచ్చారు. యూఎస్ ను తామెందుకు 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదంటూ చురకలంటించారు. బుధవారం(స్థానిక కాలమానం ప్రకారం) మీడియా సమావేశంలో మాట్లాడిన క్లాడియా . 17వ శతాబ్దం నాటి ప్రపంచపటాన్ని చూపించారు. అప్పట్లో ఉత్తర అమెరికాను 'మెక్సికన్ అమెరికా అని పేర్కొనేవారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. "గల్ఫ్ ఆఫ్ మెక్సికోను ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్న విషయాన్ని మర్చిపోవద్దు (పరోక్షంగా ట్రంప్ను ఉద్దేశిస్తూ). మనమెందుకు యునైటెడ్ స్టేట్స్ను 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదు. ఇది వినడానికి చాలా బాగుంది కదా..?ఆయన (ట్రంప్) పేరు గురించి మాట్లాడారు. మేమూ దాని గురించే చెబుతున్నాం" అని మెక్సికో అధ్యక్షురాలు వ్యాఖ్యానించారు. అమెరికాకు కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు ఉండాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

**ట్రంప్ విస్తరణ వైఖరితో కలకలం :** జనవరి 20న ట్రంప్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అయితే, గత కొద్ది రోజులుగా ఆయన తనలోని విస్తరణ కాంక్షను బయటపెడుతున్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. "గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చాలని అనుకుంటున్నా. అదే సరైంది కూడా..! లక్షలాది మంది మా దేశంలోకి అక్రమంగా ప్రవేశించకుండా మెక్సికో అడ్డుకోవాలి. ఆ దేశాన్ని మాదకద్రవ్యాల ముఠాలు నడిపిస్తున్నాయి" అని దుయ్యబట్టారు. అంతకుముందు కూడా ఈ అంశంపై ట్రంప్ మాట్లాడుతూ.. అక్రమ వలసదారులు, డ్రగ్స్ రవాణాను అడ్డుకోకపోతే.. మెక్సికోపై టారిఫ్లు కఠినంగా విధిస్తామని హెచ్చరించారు.

# కెనడా ప్రధాని రేసులో భారత సంతతి మహిళ

- ప్రస్తుతం వార్తల్లో నిలిచిన మహిళా నేత. అనితా ఇందిరా ఆనంద్
- కెనడా ప్రధాని పదవికి జస్టిన్ ట్రూడో రాజీనామా నేపథ్యంలో తెరపైకి అనిత
- న్యాయ నిపుణురాలిగా, ప్రజల పక్షాన నిలబడే రాజకీయ నాయకురాలిగా గుర్తింపు

కెనడా ప్రధాని పదవి నుంచి వైదొలుగుతున్నట్లు జస్టిన్ ట్రూడో ప్రకటించారు. ఈ ఏడాది అక్టోబర్లో ప్రధాని పదవికి ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో ఆయన పార్టీ బాధ్యతలతోపాటు, ప్రధాని పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈతరుణంలో తదుపరి ప్రధాని ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే కెనడా మంత్రి, భారత సంతతి మహిళ అనితా ఇందిరా ఆనంద్ పేరు తెరపైకి వచ్చింది. కెనడాలోని నోవాస్కోటియాలోని కెంట్విల్లెలో జన్మించిన అనిత తల్లి సరోజ్ దౌలత్ ఆమ్ అనస్తీషియాలజిస్ట్. ఆమెది పంజాబ్. తండ్రి సుందరం వివేక్ స్వస్థలం తమిళనాడు. ఆయన జనరల్ సర్జన్. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు. పెద్దమ్మాయి అనిత నైజీరియాలో కొన్నాళ్లు ఉన్న వివేక్, సరోజ్ దౌలత్ దంపతులు 1960లో కెంట్విల్లేకు వలస వచ్చారు. అనితా ఆనంద్ గ్రామీణ వాతావరణంలో పెరగడంతో తనకు విలువలతో కూడిన పనితీరు అలవడింది అని పేర్కొంటారు. స్థానికంగా ప్రాథమిక విద్య పూర్తి చేశాక క్వీన్స్ యూనివర్సిటీలో పొలిటికల్ స్టడీస్లో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆక్స్ఫర్డ్, డల్హౌసీ యూనివర్సిటీలో లా పంట్టాలు పొందారు.

అనిత కార్పొరేట్ లాయర్గా ప్రస్థానం ప్రారంభించారు. ప్రముఖ యూనివర్సిటీల్లో లా ప్రొఫెసర్గా, విజిటింగ్ లెక్చరర్గా, బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. లిబరల్ పార్టీ సభ్యురాలిగా 2019లో హౌస్ ఆఫ్ కామన్స్ ఓక్విల్లే నుంచి మొదటిసారి ఎన్నికయ్యారు. 2021 వరకూ పబ్లిక్సర్వీసెస్, ప్రొక్యూర్మెంట్ మంత్రిగా పనిచేశారు కెనడాలో ఈ పదవి అలంకరించిన మొదటి హిందూ మహిళగా గుర్తింపు పొందారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ అందించడంలో సమర్థవంతంగా వ్యవహరించారనే గుర్తింపు ఉంది. ఉక్రెయిన్పై రష్యా దాడి చేసిన సమయంలో ఉక్రెయిన్కు సైనిక సాయం అందించడానికి కెనడా చేసిన ప్రయత్నాలకు అనిత నాయకత్వం వహించారు. మాజీ రక్షణ మంత్రి సజ్జన్పై ఆరోపణలు రావడంతో ఆర్మీలో సంస్కరణలు తెచ్చేలా అనిత రక్షణ మంత్రిగా పనిచేశారు. సాయుధ దళాల్లో లైంగిక వేధింపులు అరికట్టేందుకు కొత్త సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రస్తుతం రవాణా, వాణిజ్య మంత్రిగా ఉన్నారు.

**అనిత రాజకీయ ప్రస్థానం..**

అనిత కెనడా కాన్సర్వేటివ్ పార్టీ కి చెందిన నాయకురాలు. అనిత ఎటువంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తుందో, అవి ప్రజలకు ఎంత ఆకట్టుకుంటాయో, ఆమెకు ఉన్న నైపుణ్యాలు, రాజకీయ కృషి, తాత్కాలిక అవసరాలపై ఆమె అభిప్రాయం ప్రజలపై ఎంత ప్రభావం చూపుతుందో అన్నది ఆమె ప్రధాన విజయ సూత్రం. భారతీయ%-%కెనడియన్, ఇతర కెనడియన్ సామాజిక వర్గాలతో అనిత అవగాహన పెంచుకుంటున్నందువల్ల ఆమెకు మద్దతు వచ్చే అవకాశం ఉంది. అనిత కెనడాలోని భారతీయ%-%కెనడియన్ వర్గం నుండి వస్తుంది. ఈ వర్గం దేశంలో పెద్ద సంఖ్యలో ఉండడంతో, ఈ వర్గం నుండి మద్దతు పొందడం ఆమెకు ఒక ప్రత్యేకమైన లక్షణం. కానీ, ఇదే సమయంలో ఆమెకు కాన్సర్వేటివ్ పార్టీతో జంటగా ఉండటం కొంత సవాలు కావచ్చు, ఎందుకంటే ఆమెకు మరికొన్ని సామాజిక%-%ఆర్థిక అంశాలలో ఆ పార్టీని సవాలు చేయాల్సి వస్తే, అది ఆమె విజయాన్ని అడ్డుకోవచ్చు.

**ఆర్థిక పరిజ్ఞానం..**

అనితకు ఆర్థిక రంగంలో పరిజ్ఞానం, విశ్లేషణ నైపుణ్యాలు ఉంటే, కెనడాలో ఉద్యోగుల రక్షణ, వృద్ధి, ఆరోగ్య సేవలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఆ రంగంలో శక్తివంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చు. కెనడా ప్రజలకు ఆర్థిక సహాయం, రక్షణ




ప్రణాళికలు అవసరమై ఉన్నాయి, వాటిపై అనిత వ్యవస్థాపనతో అటువంటి అవసరాలు తీర్చగలదు. నిత, కెనడా ప్రజలతో బలమైన సంబంధాలు పెంచుకునేందుకు తన దృష్టిని విస్తరించవచ్చు. ఆమె ప్రస్తుత నాయకత్వ లక్ష్యాలు, నిజాయితీ, పారదర్శకత, సామాజిక సమైక్యత వంటి అంశాలను ముందుకు తీసుకువెళ్లడం ద్వారా, ఈ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజల నమ్మకాన్ని కలిగించుకోవచ్చు.

**పురస్కారాలూ- గుర్తింపులూ...**

కెనడాలోని ఐక్యరాజ్య సమితి విభాగం ఆమెకు 2022 గ్లోబల్ సిటిజన్ అవార్డు అందించింది. ఉదారత, సృజనాత్మకత, నాయకత్వం వంటి లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారికి ఈ పురస్కారం ఇస్తుంది. అనిత కెనడా రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో సైన్యంలో లైంగిక వేధింపులకు గురైన బాధితుల తరఫున వాదించినందుకు విన్న పెగ్గాలోని మహాతాగాంధీ సెంటర్ గాంధీ శాంతి బహుమతి అందించింది. అనిత లింగ సమానత్వం, డైవర్సిటీ, ఎల్జీబీటీక్యూ హక్కుల కోసం గళమెత్తారు.

## బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై
# బాంబింగ్‌కు ఇజ్రాయెల్ ప్లాన్
### సౌదీ మీడియా లో వరుస కథనాలు




ఇరాన్ : ఇరాన్కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్బొల్లాకు మిలియన్ల డాలర్లు అందకుండా చేసేందుకు ఇజ్రాయెల్ దళాలు ఏకంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపైనే బాంబింగ్ చేసేందుకు ప్లాన్ చేశాయట. ఈ విషయాన్ని సౌదీ అరేబియా ప్రభుత్వ రంగ ఛానల్ 'అల్ అరేబియా' కథనంలో పేర్కొంది. వాస్తవానికి గత గురువారం ఇరాన్ మిలియన్ల డాలర్ల సొమ్మును హెజ్బొల్లాకు అందజేసేందుకు ప్లాన్ చేసినట్లు సౌదీ పత్రిక అల్ హదాత్ పేర్కొంది. టెహ్రాన్ నుంచి డబ్బు తీసుకెళ్లేందుకు 'మహన్ ఎయిర్' విమానం వినియోగించాలని వ్యూహరచన చేసింది. ఈ విషయం లెబనాన్కు తెలిసింది. ఆ మర్నాడే కొందరు ఇరాన్ అధికారులు మహన్ ఎయిర్ ఫ్లైట్లో బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. వెంటనే విమానం మొత్తాన్ని భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. వారి లగేజీని చెక్ చేయడానికి లెబనాన్ భద్రతాధికారులు ప్రయత్నించగా.. ఇరాన్ అధికారులు ప్రతిఘటించారు. కానీ, లెబనాన్ సిబ్బంది మాత్రం తనిఖీలు చేసి కొన్ని అనుమానాస్పదమైనవి, సొమ్ములను స్వాధీనం చేసుకొన్నారు. దీనిపై ఆ విమానంలో వచ్చిన ఇరాన్ దౌత్య ప్రతినిధి మాట్లాడుతూ.. తమ బ్యాగుల్లో కొన్ని పత్రాలు, ఎంబసీ నిర్వహణ ఖర్చులకు చెల్లించేందుకు సొమ్ములు ఉన్నాయని పేర్కొన్నారు. మరోవైపు లెబనాన్ మంత్రి బస్సమ్ మలావి మాత్రం ఆ రోజు సాయంత్రం వరకు ఎయిర్ పోర్టు నుంచి వచ్చే ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. నగదు లేకపోవడంతో ఎయిర్ పోర్టుపై బాంబింగ్ ప్లాన్ను ఇజ్రాయెల్ పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అక్టోబర్ 2024 నుంచి లెబనాన్ ఆర్మీనే స్వయంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేస్తోంది. గతంలో ఈ ఎయిర్ పోర్టును హెజ్బొల్లా ఆధీనంలో పెట్టుకొని ఆయుధాలు, నగదు స్మగ్లింగ్కు వాడుకొంటోందని చాలా మంది రాజకీయ నాయకులు కొన్నేళ్లుగా అసంతృప్తితో ఉన్నారు.

**లెబనాన్లో అధ్యక్ష ఎన్నిక..** లెబనాన్ పార్లమెంట్లో అధ్యక్ష ఎన్నిక ప్రయత్నాలు జోరందుకొన్నాయి. మాజీ అధ్యక్షుడు మైఖేల్ ఔన్ స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకోవడానికి గత రెండేళ్లలో 12 సార్లు యత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ప్రస్తుతం అధ్యక్ష రేసులో ఆర్మీ కమాండర్ జోసఫ్ ఔన్ ముందంజలో ఉన్నారు. అమెరికా, సౌదీకి అత్యంత సన్నిహితుడిగా అతడికి పేరుంది. ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య జరుగుతున్న యుద్ధం నుంచి కోలుకొని దేశ పునర్నిర్మాణం చేయాలంటే అతడి ఎంపిక చాలా అవసరం ఉంది.

# "ఇండియా కూటమి" షట్టర్లు క్లోజ్..



న్యూఢిల్లీ: నరేంద్ర మోడీ ఏ ముహూర్తాన ఆ విమర్శలు చేశారో తెలియదు గాని.. అవన్నీ వాస్తవంలో కనిపిస్తున్నాయి. కేవలం ఆరు నెలల్లోనే ఇండియా కూటమి కాకావికలం అయిపోతోంది. హర్యానా , మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. జార ండ్ , జమ్మూ కాశ్మీర్ లోనూ పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇక దానికి తోడు గౌతమ్ అదాని వ్యవహారంలో సమాజ్ వాద్ పార్టీ , తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు కాంగ్రెస్ తో స్వరం కలపలేకపోయాయి. ద్రావిడ మున్నేట్ర కజగం పార్టీ తమిళనాడు వరకే చాలంటూ ఆగిపోయింది. ఇక మహారాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు విడిపోయాయి. దీంతో ఇప్పట్లో అవి కలిసే పరిస్థితి లేదు. మరోవైపు ఇండియా కూటమి కేవలం పార్లమెంటు ఎన్నికల వరకేనని రాష్ట్రీయ జనతాదళ్ స్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఆప్ కే తాము మద్దతు ఇస్తామని ప్రకటించింది. దీంతో ఇండియా కూటమికి బీటలు వారాయి.ఇండియా కూటమికి బీటలు వారాయి అని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహార సాగుతోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి అని అనుకుంటే తప్పనిసరిగా దాని మూసివేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి వ్యూహాలు రచించకపోవడం.. ఒకవేళ అవి రచించినా అమల్లో పెట్టకపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ జనతా నేత తేజస్వి యాదవ్ ఇండియా కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంటు ఎన్నికల వరకే ఇండియా కూటమి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలు తమ అవసరాల దృష్ట్యా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. కలిసి పోటీ చేయాలని సందర్భం వచ్చినప్పుడు.. ఒంటరిగానే ఎన్నికల బరిలో ఉండి.. తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చని పేర్కొన్నారు. తేజస్వి యాదవ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో%ౌ% జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. " ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇకపై ఆ కూటమి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. ఈ లెక్కన చూస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. ఇవే గనుక మునుముందు కొనసాగితే దేశంలో బలమైన ప్రతిపక్షం అంటూ ఉండదు. మోడీ ఆడుతున్న గేమ్లో ఇండియా కూటమి చిక్కి విలవిలలాడిపోవడం అత్యంత దారుణమని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

**మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఆప్ ప్రయత్నం**

**ఆప్ పాలనకు గండి కొట్టేలా కమలనాధుల వ్యూహాత్మక అడుగులు**

న్యూఢిల్లీ, జనవరి 09: డిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా పార్టీ సందేశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించింది. దీంతో ఈ రోజు.. అంటే గురువారం సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ ఎన్నికల కోసం.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. పార్టీ గెలుపు వ్యూహాలపై వారితో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ సందర్భంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ సహా ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది. నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికార పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకొంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొంది. ఇప్పటికే వరుసగా రెండు సార్లు అధికారాన్ని అందుకొన్న ఆప్.. మరో సారి అంటే ముచ్చటగా మూడో సారి అధికారాన్ని అందుకోవాలని ఓ ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. అందుకోసం ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పరివారంతో తనదైన శైలీలో ఆయన ముందుకు వెళ్తున్నారు. అదీకాక.. ఢిల్లీ మద్యం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆప్ నేతలు మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ తదితరులు వరుసగా అరెస్ట్ అయ్యారు. అయితే ఢిల్లీ డిప్యూటీ సీఎం పదవికి మనీష్ సిసోడియా అరెస్ట్ అయిన వెంటనే రాజీనామా చేశారు. కానీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదు. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలంటూ బీజేపీ గట్టిగా డిమాండ్ చేసింది.




కానీ ఆయన తన సీఎం పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. ఇక కేజ్రీవాల్కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కేబినెట్లోని సీనియర్ నేత అతిషిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు చేపట్టడం ద్వారా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన నిర్దోషత్వాన్ని నిరూపించుకొంటానంటూ కేజ్రీవాల్ రాజీనామా చేసే సమయంలో ప్రకటించారు. అలా మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొంటానని ఆయన స్పష్టం చేశారు. అలాంటి వేళ.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలిచి.. అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది.

గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 7 లోక్ సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఢిల్లీ ఓటరు పట్టం కట్టనున్నాడు తెలియాలంటే.. మాత్రం ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆగాల్సి ఉ ఒదన్నది సుస్పష్టం. దేశ రాజధాని నూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలు

**ప్రారంభించిన ప్రధాని మోడీ**



భువనేశ్వర్ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్ప్రెస్‌కు ఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత ఎన్ఆర్ఐలను ఉద్దేశించి, ప్రధాని మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

# తప్పు జరిగింది.. క్షమించండి..



- తిరుపతి ఘటనాస్థలిలో పవన్ కళ్యాణ్
- ఘటనకు బాధ్యులపై డిప్యూటీ సీఎం, సీరియస్

తిరుపతి: గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి గురువారం తిరుపతి చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుపతి ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు టీటీడీ ఛైర్మన్, ఈవో, జేఈవో బాధ్యత వహించాలని అన్నారు. టీటీడీ ఈవో, జేఈవో వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఆ ముగ్గురు కారణంగా చంద్రబాబుకు కూడా చెడ్డపేరు వస్తుందని చెప్పారు. ఆ ముగ్గురు సక్రమంగా వ్యవహరించి ఉంటే ఈ దుర్ఘటన జరిగి ఉండేది కాదని పవన్ కల్యాణ్ అన్నారు. తప్పు జరిగిందని క్షమించాలని అన్నారు.

**తప్పు జరిగింది.. క్షమించండి...**

ఇంత మంది ఉండి కూడా ఆరుగురు ప్రాణాలు పోవడం అంటే సరికాదని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యక్తిగతంగా ఈ ఘటన తనను కలచి వేసిందన్నారు. ఈవో, అడిషనల్ ఈవో బాధ్యత తీసుకోవాలని, ఇది గేమ్ కాదని పవన్ కల్యాణ్ అన్నారు. తొక్కిసలాట జరిగినప్పుడు పోలీసులు కంట్రోల్ చేయలేరా? అని ఆయన ప్రశ్నించారు. జేఈవో వెంకన్న చౌదరి, ఈవో శ్యామలరావు పూర్తిగా విఫలమయ్యారని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.



# అంబేద్కర్ రాజ్యాంగం... ఇతర దేశాలకూ ఆదర్శం

- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రభుత్వం అండ
- ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ
- విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జేఏసీతో సమావేశం
- ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకం అమలులోనూ వైసీపీ మోసం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి: సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతో క్రుషి చేసిన వ్యక్తి రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 సంక్షేమ డైరీని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించిన అనంతరం.. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహోన్నత వ్యక్తి స్ఫూర్తితో డైరీ ఆవిష్కరణలు వంటి మంచి కార్యక్రమాలు అసోసియేషన్ చేపట్టడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భారతదేశం అమలు చేస్తుంటే... భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తితో అనేక దేశాలు తమ రాజ్యాంగాలను రచించుకోవడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కారానికి క్రుషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వేళలా ఉద్యోగులకు సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నష్టాల ఊబిలోకి తోసి.. నాశనం చేసిందని తెలిపిన మంత్రి గొట్టిపాటి, కూటమి ప్రభుత్వ హయాంలో.. సంస్కరణల అమలుతో విద్యుత్ శాఖను మరలా గాడిలో పెడుతున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థ పునర్వైభవం కోసం ఉద్యోగులూ తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఉద్యోగులూ.... వినియోగదారులూ... గత వైసీపీ ప్రభుత్వ బాధితులే**

ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన పలు సమస్యలను కొందరు ఉద్యోగులు మంత్రి గొట్టిపాటి ద్రుష్టికి తీసుకు వచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి... ఉద్యోగుల అభిప్రాయం మేరకు త్వరలోనే జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)తో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాల కోసం ధర్నాలు చేశారని, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఉద్యోగస్తులకు ఆ ఇబ్బంది లేదని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ద్వారా బిల్లులు తగ్గే అవకాశం ఉన్నా ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టని వైసీపీ ప్రభుత్వం, కరెంటు బిల్లుల పేరిట వినియోగదారులపై భారీగా విద్యుత్ భారం మోపిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందాల్సిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వైసీపీ ప్రభుత్వం మాయ చేసి... వారిని మోసం చేసిందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి సమస్యలను అయినా వెంటనే పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వంలో చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు దాటినా కొన్ని ప్రాంతాల్లో ఇంకా విద్యుత్ అందుబాటులోకి రాలేదని, అటువంటి ప్రాంతాలకు కూడా పునరుత్పాదక విద్యుత్ ద్వారా వెలుగులు నింపుతున్నామని చెప్పారు. అటువంటి ఒక తండాలోని సుమారు 1550పైగా కుటుంబాలకు మొదటిసారి విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపిన మంత్రి గొట్టిపాటి శుక్రవారం తండాకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరీతో పాటు ఏపీ స్టేట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ విద్యుత్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్, ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కేలండర్లతో పాటు టేబుల్ కేలండర్ ను కూడా మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రిడ్ డైరక్టర్ ఏకేవీ భాస్కర్, హెచ్ ఆర్ డైరక్టర్ పి నవీన్ గౌతమ్, వీటీపీఎస్ ఓఅండ్ఎమ్ సీఈ టి నాగరాజు, వివిధ విభాగాలకు చెందిన సీఈలు పద్మ సుజాత, శైలజతో పాటు అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్ శివకుమార్, కార్యదర్శి ఏవీ కిరణ్, డైరీ కమిటీకి చెందిన పీ సోలోమన్ రాజ్ తో పాటు పలువురు ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



## డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే
# భక్తులు చనిపోయారు

- సీఎంకు అధికారులు అందచేసిన నివేదిక
- సంఘటన జరిగిన 20 నిముషాల వరకు అంబులెన్స్ డ్రైవర్ అందుబాటులో లేరు
- సకాలంలో చికిత్స అందక పోవడం వల్ల భక్తులు మృతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ లో తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబుకు అధికారులు ఇవాళ నివేదిక అందజేశారు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారని అందులో పేర్కొన్నారు. డీఎస్పీ అత్యుత్సాహం వల్ల భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో తొక్కిస లాట జరిగినట్లు వెల్లడించారు. ఘటన సమయంలో డీఎస్పీ సరిగా స్పందించలేదని తెలిపారు. దీంతో ఎస్పీ సుబ్బారాయుడు వెంటనే తన సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేసినట్లు నివేదికలో స్పష్టంచే శారు. మరోవైపు అంబులెన్స్ను టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ దూరం గా వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన తర్వాత దాదాపు 20 నిమిషాల పాటు డ్రైవర్ అందుబాటులోకి రాలేదని వివరించారు. దీంతో క్షతగాత్రులకు సకాలంలో చికిత్స అందక చనిపోయారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే తిరుపతి ఘటనపై ఉండవల్లిలోని తన నివాసంలో ఉదయం సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**తిరుమలకు హుటాహుటిన సీఎం, డీసీఎం...**

అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి తిరుపతికి చేరుకున్నారు. అక్కడి నుంచిఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తొక్కిసలాటకు గల కారణాలను అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఆ తర్వాత ఆస్పత్రికి వెళ్లి బాధి తులను పరామర్శించనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం తిరుపతికి వెళ్లి బాధితులను కలిశారు. సంఘటనకు గల కారణాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. విద్య, వైద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణి కోట్లాది మంది తెలంగాణ ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని పేద కుటుంబాల ఆరోగ్యానికి, ఉన్నత విద్యకు భరోసాగా నిలిచిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల పూర్తిగా నీరుకారిపోతున్నాయి. నెలల తరబడి ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఈనెల 10 నుండి రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో 'ఆరోగ్యశ్రీ' సేవలు నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు విడుదల చేసిన ప్రకటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది పేద ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం బాధాకరం. 'ఆరోగ్యశ్రీ' పథకం అమలులో మీరు అనుసరిస్తున్న తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుగా' ఉంది. ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించిన మీరు ఆచరణకు వచ్చేసరికి అసలు బిల్లులే చెల్లించకుండా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్నారు. పేదలకు ప్రైవేట్ వైద్యం అందకుండా చేయడం ఎంత వరకు సమంజసం? తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పాలకులు సైతం ఏనాడూ ఆరోగ్య శ్రీ పథకాన్ని సక్రమంగా అమలు చేసిన దాఖలాల్లేవు. బకాయిలు చెల్లించకుండా పేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందకుండా చేస్తూ ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించడంతోపాటు ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాక ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతున్నారు. మీ ఏడాది పాలనలో దాదాపు రూ.1000 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు నెట్ వర్క్ ఆసుపత్రులు చెబుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు నిర్ణయించిన ధరతో పోలిస్తే సగానికంటే సగం తక్కువ ధరకే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు నిర్వహిస్తున్నప్పటికీ, ఆ బిల్లులను కూడా నెలల తరబడి చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు, ప్రభుత్వ పన్నులు చెల్లించలేక పోతున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవలందించేందుకు నిరాకరిస్తున్నాయి. మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా సకాలంలో వైద్యం అందక, ఆపరేషన్లు నిర్వహించకపోవడంతో రాష్ట్రంలో అనేక మంది రోగులు మృత్యువాత పడుతున్న సంఘటనలు తీవ్రంగా కలిచివేస్తున్నాయి. తక్షణమే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులతో, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో సమావేశమై ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖలో హెచ్చరించారు.



## రెండు లక్షల కోట్లకు పైగా అభివృద్ధి పనులు
# చారిత్రాత్మక ఘట్టం



ఏపీ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్రమోదీ విశాఖపట్నంలో రూ.2,08,548 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం అభినందనీయమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా చారిత్రాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. చరిత్రలోనే మరెన్నో లేని విధంగా ఇండియా ప్రభుత్వం నాయకులు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, విశాఖలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం, గంగవరం పోర్టు-స్టీల్‌ప్లాంటు మధ్య 3, 4 రైల్వే లైన్ల నిర్మాణం, దువ్వాడ-సింహాచలం (ఉత్తర) మధ్య మూడు, నాలుగు రైల్వే లైన్ల నిర్మాణం, విశాఖ-గోపాలపట్నం మధ్య 3, 4 రైల్వే లైన్ల నిర్మాణం, గుత్తి-పెండేకల్లు మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం వర్షిణియమన్నారు. మహబూబ్‌నగర్-డోన్ మధ్య రైల్వే లైన్ విద్యుద్దీకరణ, ఎన్‌హెచ్-167కి ఆదోని వద్ద బైపాస్ నిర్మాణం, డోర్నాల నుంచి కుంట జంక్షన్ వరకు ఎన్‌హెచ్-765 రెండో లేన్ నిర్మాణం, సంగమేశ్వరం నుంచి నల్లకాలువ సెక్షన్ వరకు ఎన్‌హెచ్-167 రెండో లేన్ విస్తరణ, ఎన్‌హెచ్ 67 నుంచి తాడిపర్తికి నాలుగో లేన్ నిర్మాణం, ఎన్‌హెచ్-167బి లో మైదుకూరు నుంచి ముదిరెడ్డిపల్లి వరకు రెండో లేన్ నిర్మాణం, ఎన్‌హెచ్-440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు రెండు, నాలుగో లేన్ల విస్తరణ, ఎన్‌హెచ్-565లో దావులపల్లి నుంచి మల్లెపాలెం వరకు రెండో లేన్ నిర్మాణం, ఎన్‌హెచ్-365బీబీలో బుట్టాయగూడెం నుంచి పట్టిసీమ వరకు రెండో లేన్ విస్తరణ, ఎన్‌హెచ్-167 ఏజీలో కొండమోడు నుంచి పేరేచర్ల సెక్షన్ వరకు నాలుగో లేన్ విస్తరణ చేపట్టడం అభినందనీయం అన్నారు. ఎన్‌హెచ్-516ఈ పాడేరుకు బైపాస్ రహదారి నిర్మాణం, అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధి,కృష్ణపట్నం ఇండస్ట్రియల్ ఏరియాలో క్రిస్ సిటీ నిర్మాణం, జాతికి అంకితం చేసిన గుర్తి-ధర్మవరం రైల్వే లైన్ డబ్లింగ్, విజయవాడ-గుడివాడ-భీమవరం-నర్సాపూర్, గుడివాడ-మచిలీపట్నం, భీమవరం-నిడదవోలు రైలు మార్గాల విద్యుద్దీకరణ, ఇంకా మరో ఎనిమిది ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారనీ తెలిపారు.



# సంక్రాంతికి టీజీఎస్ ఆర్టీసీ సన్నద్ధం

**ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 19, 20 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పందల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను వెబ్ సైట్ లో చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

## కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో
# ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేతలు

- తెలంగాణ రాజకీయాల్లో రచ్చ రేపుతున్న ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారం
- కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్న కాంగ్రెస్ నేతలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ మాట్లాడుతూ.. కేటీఆర్.. మీరు కేసీఆర్ సైనికుడివి కాదు.. యువరాజు అని ఆరోపించారు. పదేళ్ల క్రితం మీ నాయన తెలంగాణ నినాదంతో వచ్చి తెలంగాణను దోచుకున్నాడని తెలిపారు. ఇప్పుడు నువ్వు అదే నినాదం ఎత్తుకోవాలని చూస్తున్నావు.. నీ డైలాగులు చెల్లవని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాపలా కుక్క లెక్క ఉంటాం అని దోచుకున్నారు.. ఏడాది పాలనలో మీద అవినీతి ముద్ర వేయాలని చూస్తున్నారని అన్నారు. రూ. 7 లక్షల కోట్లు అప్పు చేసి కాంట్రాక్టర్లకు దోచి పెట్టావు.. వాళ్లంతా మీ బినామీలే కదా..? అని దుయ్యబట్టారు. మీ సొంత చెల్లి కమిషన్ కోసమే.. కదా లిక్కర్ బిజినెస్ చేసిందంటూ ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ పది సంత్సరాలు మంత్రిగా చేసి ఎంత సహనంతో ఉండాలి.. సహనం కోల్పోయి మాట్లాడుతుండని ఆరోపించారు. లొట్ట పీసు కేసు అంటావ్.. నేను కేసీఆర్ సైనికుడి అంటావ్.. ఇదేనా కేసీఆర్ మీకు నేర్పించిన సంస్కృతి అని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాని గౌరవించడం నేర్చుకో అని అన్నారు. హెచ్ఎండీఏ రూ.8 వేల కోట్లు పెనాల్టీ చెల్లించింది.. నువ్వు తప్పు చేయకపోతే ఎందుకు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేయకు.. భాష సంస్కృతి నేర్చుకో అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. కేటీఆర్‌కి ఏ కోర్టులో ఊరట రావటం లేదంటే.. తప్పు చేసినట్లు తేలుతుందన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ విచారణకు పూర్తిగా సహకరించాలి.. ఆర్బీఐ నిబంధనలు తుంగలో తొక్కి రూ. 55 కోట్లు ఎలా దారి మళ్లించారని ప్రశ్నించారు. గ్రీన్ కో కంపనీ ద్వారా ఎలెక్ట్రోల్ బాండ్ల పొందారు అంటే.. క్విడ్ ప్రో కో స్పష్టం అవుతుందని తెలిపారు. ఎన్ని ప్రలోభాలు రేవంత్ రెడ్డిని పెట్టినా.. చట్టపరంగా ఎదుర్కొన్నారు తప్ప మీలా వ్యవహరించలేదని పేర్కొన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ అండతో భూ అక్రమాలు చేశారు.. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే.. చూస్తూ ఊరుకోం.. చేసిన తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని మేడిపల్లి సత్యం అన్నారు.

# ఈ ప్రశ్నలకు సమాధానాలేవీ ముఖ్యమంత్రిగారు?

- అధికారులకు మారుతున్న సాంకేతికత ఉందా?
- పాలకవర్గ సభ్యుల్లో పూర్వానుభవం ఎందరికి ఉంది?
- కొత్త నిర్ణయాలు తీసుకునేప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఉందా?
- ఏపీలో తిరుమల ఒక భాగమేనా అక్కడి నిర్ణయాలపై సీఎం కార్యాలయం ఎందుకు పరిశీలన చేయలేక పోతుంది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తిరుపతిలోని తొక్కిసలాట సున్నితమైన అంశం..దీనికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి- రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత గురువారం మీడియాను వేదికగా చేసిన వినతి ఇది. వాస్తవమే.. సున్నితమైన అంశాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాలు సహకరించాలి. అక్కడ ఈ వర్గాలు విబేధాలను విస్మరించి సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలి కూడా. అయితే అంతకు ముందు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే సమయంలో ఎవరినైనా ప్రభుత్వం సంప్రదించిందా అంటే దానికి సమాధానం లేదు. మరో విషయం ఏమిటంటే తిరుమల శ్రీవారి దేవాలయ నిర్వహణ బాధ్యతలను అప్పగించే సమయంలో ప్రభుత్వం సమర్థులైన అధికారులు, పాలకవర్గ సభ్యులను నియమించాలి. పూర్వ అనుభవం ఉన్నవారిని కొందరినైనా పాలకవర్గంలో సభ్యులుగా తీసుకోవాలి. ఆ సభ్యులు కూడా ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమాల సమయంలో తిరుమలకు చేరుకుని అధికార యంత్రాంగానికి చేదోడువాదోడుగా ఉండాలి. అలా ఉన్నారా అంటే దీనికి సమాధానం లేదు. పాలకవర్గ సభ్యుల్లో ఎక్కువ మంది ఇతర వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కొనసాగుతున్నవారే. వారికి ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమాల్లోనూ సమయంలో కేటాయించలేని పరిస్థితి. మరి ఇంత మంది మృతికి ఎవరిని బాధ్యులను చేయాలి.

ఎవరిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దీనికి సరైన సమాధానం కనపడటం లేదు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ పాలన చేస్తున్న జననేత. తిరుమల వంటి అతి పెద్ద సంస్థ బాధ్యతలు నిర్వహించే అధికారులు కూడా సమస్యల పరిష్కారానికి, పెద్ద పెద్ద కార్యక్రమాలకు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. మూసపోత విధానాలు అనుసరించకూడదు. గత అధికారులు కొనసాగిస్తున్న విధానాలను పరిశీలించాలి. మారిన విధానానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని ఉపయోగించాలి. మరి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఈ విధానాలు పాటించారా? దీనికి సమాధానం లేదు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతి మరకలు లేని, ప్రభుత్వ విధుల పట్ల నిబద్ధత కలిగిన అధికారులనైతే నియమించగలరు కానీ..ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో సమర్ధులైన అధికారులను పూర్తిగా నియమించలేరు. ముఖ్యమైన బాధ్యతలను అందిపుచ్చుకున్న అధికారులు తనకు అటువంటి అంశాలపై ప్రావీణ్యత లేకపోయినా.. అటువంటి వారిని సహాయకులుగా నియమించుకుని పాలన చేపట్టాలి. అలా చేసినట్లైతే ఈ దర్ఘటన జరిగి ఉండేది కాదేమో. సంఘటన జరిగిన తరువాత ఎంత మంది వచ్చినా లాభం ఏముంటుంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి వర్గంలోని సగం మంది తిరుమలలో ఉన్నా, పోయిన ప్రాణాలు తిరిగి ఇవ్వలేరు కదా. సంఘటనకు ముందు మరి కొన్ని జాగ్రత్తలు అటు టీటీడీ పాలకవర్గం, అధికారులు, అమరావతిలోని ఉన్నతాధికారులు తీసుకుని ఉండి ఉంటే బాగుండేదని సామాన్య భక్తుడు కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోది విశాఖ పర్యటన విజయవంతం అయిన సంతోషం ఒక ఒక రోజు కూడా గడవక ముందే ముఖ్యమంత్రికి ఈ దుర్ఘటన ఎదురైంది. ఆయన ఎంత మందిపై చర్యలు తీసుకున్నా, మృతుల కుటుంబాలకు సాయం చేసినా ఆ కుటుంబాలకు కలిగిన లోటును భర్తీ చేయలేరు. త్వరలోనే గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి. ఈ దుర్ఘటనను పరిగణనలోకి తీసుకుని ఇప్పటి నుంచి ప్రభుత్వం మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముదస్తు చర్యలు తీసుకోవాలి.

# వక్ఫ్ బోర్డుకు 65,783 ఎకరాల ఆస్తి ఉంది

- వక్ఫ్ బోర్డు ఆస్తి 31,590 ఎకరాలు అన్యాక్రాంతం
- వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడుతా
- వక్ఫ్ బోర్డు లావాదేవీలన్నీ ఫిబ్రవరి 1 నుండి ఆన్ లైన్ లోనే నిర్వహణ
- రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ఉన్న 65,783 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడతామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుడి కోసం దాతలు ఇచ్చారని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ముస్లిం మతానికి చెందిన పేదలకు, వితంతువులకు, అనాధలకు ఖర్చు చేస్తామే కాని ఇతరులు ఆక్రమించుకోవడానికి కుదరదన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తి అంటే దేవుడి ఆస్తి అని దానికి బోర్డు చైర్మన్, సభ్యులు ధర్మకర్తలుగా మాత్రమే ఉంటామని అంతే కాకుండా ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే బాధ్యత మా పై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుని కోసం దాతలు ఇచ్చారన్నారు. మసీదులకు మా తాతలు ధర్మకర్తలుగా, ముతావల్లీలుగా వున్నారని, కాభట్టి మేము ఆ ఆస్తిని అమ్ముకోవచ్చు అన్న అపోహలో కొందరు వున్నారన్నారు, అది జరుగదు, జరగనియ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల వెంకటేశ్వర స్వామిని భక్తితో చూసినట్టు వక్ఫ్ బోర్డు ఆస్తులను కూడా అలాగే చూస్తారని, ముఖ్యమంత్రి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముకానివ్వనని అంతే కాకుండా వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతానన్నారు. ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల అవసరాల కోసం వక్ఫ్ బోర్డు భూములను నష్ట పరిహారంగా తీసుకోవచ్చుని, కాని ప్రైవేట్ వ్యక్తులకు అది వీలుకాదన్నారు. గతంలో 65,783 ఎకరాల భూమి మసీదులు, దర్గాలకు దానంగా ఇచ్చారన్నారు. ఇందులో 31,590 ఎకరాల భూములు ఆక్రమణ లో వున్నాయన్నారు. ఈ భూములను కొందరు తెలిసో, తెలియకో కొన్నారన్నారు. కొన్నవారు ప్రతి అంగుళం భూమిని వెనక్కి ఇవ్వాల్సిందేనన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలపై సర్వే సంపూర్ణంగా జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో 651 ఎకరాలపై 40 ఫిర్యాదులు వచ్చాయన్నారు. కలెక్టర్, ఎస్పీ లు ఈ ఫిర్యాదులపై దర్యాప్తు చేయాలని కోరుతున్నామన్నారు.

జిల్లాల్లో వక్ఫ్ ఇన్ స్పెక్టర్లు చేయాల్సిన పనులను ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారన్నారు. వక్ఫ్ బోర్డుకు వచ్చిన ఆదాయం ఆయా ప్రాంతాల్లోనే అబివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. ఉదాహరణకు కొండవీటి దర్గా వద్ద 87 ఎకరాల వక్ఫ్ భూమి ఉండగా వాటిలో సగం ఆక్రమణలో ఉందన్నారు. వాటి పరిశీలనకు వెళ్లిన అధికారులపై ఆక్రమణల దారులు దాడి చేశారన్నారు. ప్రస్తుతం దాడి చేసినవాళ్లు జైల్లో వున్నారన్నారు. వక్ఫ్ బోర్డుకు చెందిన ఆస్తులు తక్కువ కు కొన్నారన్నారని, ఇదెక్కడి న్యాయమో తెలియటం లేదన్నారు. ఇది దేవుడి ఆస్తి అని అందరమూ ధర్మంగా ఉందామని పిలుపునిచ్చారు. దేవుడి ఆస్తి కాపాడి పేద ప్రజలకు మేలు చేయాలనే ఆశతో ఉన్నామన్నారు. ఫిబ్రవరి 1 నుండి వక్ఫ్ బోర్డు లావాదేవీలన్నీ ఆన్ లైన్ లో వుంటాయని, వచ్చే రెవెన్యూ కూడా పారదర్శకంగా ఆన్ లైన్ లోనే నిర్వహిస్తామన్నారు. వక్ఫ్ బోర్డు నుంచి వచ్చే ఆదాయం నుంచే సిబ్బంది జీత భత్యాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇకపై నుంచి కమర్షియల్ భూములను ఖాళీగా వుంచమని, లీజ్‌కు ఇస్తామన్నారు. దానివల్ల వక్ఫ్ బోర్డుకు ఆధాయం



వచ్చేటట్టు చేస్తామన్నారు. లీజ్ ను ముస్లిం లు మాత్రమే తీసుకోవాలన్న రూల్ ఏమీ లేదని, ఏ మతం వారైనా ఆ ఆస్తులను లీజుకు తీసుకోవచ్చన్నారు. వక్ఫ్ బోర్డు, ఇస్లాం సెక్యులర్ అని అన్నారు. మా తాత రాజు, నేను రాజు అంటే కుదరదని, ఆరోజులు పోయాయని, వాస్తవానికి దగ్గరగా ఉండాలన్నారు. ఏ మతానికి చెందినవారికైనా శక్తి సామర్థ్యం వుంటే వక్ఫ్ బోర్డు భూములు లీజుకు తీసుకోవచ్చున్నారు. ప్రథమ ప్రాధాన్యత అంటూ ఎవ్వరికీ వుండదన్నారు. కాని ప్రొహిబిటెడ్ పనులకు మాత్రం అంటే మద్యం షాపులకు అలాంటి వాటికి మాత్రం వక్ఫ్ బోర్డు ఆస్తులు లీజుకు ఇవ్వమన్నారు. లీజు ఆస్తులపై వచ్చే రెవెన్యూ మాత్రం ముస్లిం మతానికి చెందిన పేదలు, వితంతువులు, అనాధలకు మాత్రమే అందిస్తామన్నారు. పక్క రాష్ట్రాల నుంచి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు నిధులు తెచ్చుకుంటున్నాయని, అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ కూడా తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి చేయాలనే సంకల్పంతో ఉన్న వక్ఫ్ బోర్డుకు అందరూ సహకరించాలని కోరుతున్నానన్నారు.

# పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నిస్తా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమస్యలపై మండల ప్రశ్నిస్తానని కరీంనగర్ నియోజకవర్గం పుట్ట బద్దుల నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఈరోజు సుల్తానాబాద్, ఓదెల మండలాలలోని వివిధ పాఠశాలలా యాజమాన్యాలను పట్టబద్రులను కలసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు. ఓదెలలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఓదెలలో వర్క్ చేసి సుల్తానాబాద్ ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఆరేపల్లి రాజయ్య, ఓదెల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర రమేష్ కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ట్రస్మా కార్యదర్శి బుచ్చిరెడ్డి ట్రస్మా బాద్యులు శ్రీధర్ ,సతీష్ ,పండుగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మోక్ష మార్గాలను చూపే ఉత్తర ద్వార దర్శనం

## కిటకిటలాడుతున్న వైష్ణవాలయాలు
## తిరుమలలో 10 రోజుల శ్రీవారి దర్శనాలు

**దేవతల సంఖ్య మూడు కోట్లు అని కొందరు...33 కోట్లు అని మరికొందరు అంటుంటారు. అయితే కోటి అనేది వాస్తవానికి సంఖ్యాశాస్త్ర సంకేతం కాదు. ఏకాదశ రుద్రులు (11), ద్వాదశ ఆదిత్యులు (12), అష్ట వసువులు (8), ఇద్దరు అశ్వినీ దేవతలు..ఇలా మొత్తం 33 మందిని ముక్కోటి దేవతలు అని పిలుస్తారని చెబుతోంది వేదం. సృష్టిక్రమంలో వీరిదే బాధ్యత..వీళ్లంతా ఒక్కటై శ్రీ మహావిష్ణువుని సేవించేందుకు వైకుంఠానికి వెళతారు. నారాయణుడితో కలసి భూలోకానికి తరలివస్తారు. ఈ రోజే వైకుంఠ ఏకాదశి.. ముక్కోటి దేవతలు దిగివచ్చే రోజుకావడంతో ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. మరి ఈ ఏకాదశి ప్రాముఖ్యతను ఓ సారి పరిశీలిస్తే....**

ముక్కోటి (వైకుంఠ) వైభవం ఏకాదశి ఉత్తర దర్శనం ఈనెల 10న ప్రతినెలలో వైకుంఠ ఏకాదశిలు రెండు వసాతయి. కాని వాటిలో ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి 10వ తేదీన ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి ఉత్తర దర్శనం, మనం తరచూ స్వర్గం, నరకం, వైకుంఠం, కైలాసం వంటి వాటిని తలుసుతంటాము. వైకుంఠములో లక్ష్మి సమేతుడై శ్రీమన్నారాయణుడు, కైలాసంలో ఆది దంపతులు శ్రీ పర్వతీ సమేతుడై మహేశ్వరుడు కొలువై ఉంటారని, వాళ్ళ నివాస స్థానాలు అవేనని మనకు తెలుసు. మన మిత్రుడో, బంధువో కొత్తగా ఇల్లు నిర్మించుకొంటేనే మనం ఆసక్తిగా, పరిశీలనతో చూసి ఆనందిస్తాం అటువంటిది సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు లక్ష్మి సమేతుడై నివసించే వైకుంఠం గురించి తెలుసుకుందాం.

శ్రీపోతన మాత్యుడు తన భాగ వతంలోని గజేంద్ర మోక్షము ఉపాఖ్యానంలో ఒక చోట **“ఆల వైకుంఠపురంబులో నగరిలో నామూల సాథంయిదవలమందర వనాంతరామృతనరః ప్రాతేం దుకాం తోవలో తృలపర్యంకరమావినోదియగు నాపన్న ప్రసన్నుందు నిహ్వల నాగేంద్రముషాహిపాహియమగుయాయ నంరంభియై”** అని కొద్దిగా వైకుంఠాన్ని వర్ణించారు. ఈ పద్యంలో రెండు లైను పోతనామాత్యుడు వైకుంఠ వర్ణన తట్టకపోతే. సాక్షాత్తు శ్రీరాముడే వచ్చి “మందరవనాంతరామృతసరఃప్రాతేందుకంతో పలోత్పల-సంరభివై అని పూరించాడని పెద్దలందరూ చెపుతారు. ఇంతకీ ఆ వైకుంఠం ఎలా ఉందంటే (పోతన గారి మాటల్లో అది వైకుంఠం. అందులో రాచనగరం. ఆనగం మూలగా పెద్ద భవనం. ఆ ప్రక్కనే మందార మొదలగు పూల వనం మధ్యలో ఒక అమృత సరస్సును ఆనుకొని చంద్రకాంతమణి వేదిక. ఆ వేదిక మీద కలువపూల పాన్పు. ఆ పాన్పుపై మహాలక్ష్మితో సరసాలాడుతూ శ్రీమన్నారాయణుడు. ఎంతో సొగసుతో ఒప్పారుతోంది వైకుంఠం. ఇంకా వైకుంఠం లోపల ఎలా ఉందో చుద్దాం ఒకసారి సనకసనందనదులు భక్తితో పద్మనాభుని దర్శించాలనే ఉద్దేశంతో వైకుంఠం చేరుకొన్నారు. వైభవోపేతమైన వైకుంఠం చూసి ఆశ్చర్యపోయారు. దివ్యమైన శోభతో, దేదీప్యమానంగా మనోహరంగా ఉంది. ఇక్కడ ప్రవేశించిన భక్తులకు పునర్జన్మలేదు. కైవల్యాంకాంక్షించే వారు నిరంతరం హరినామ సంకీర్తనం చేస్తూ ఆనంద రూపులైన వారు వైకుంఠం చేరగలరు. శ్రీ మహావిష్ణువు త్రిగుణాతీతుడు. సర్వాంతర్యామి. అజుడు, ఆద్యంత రహితుడు. అనంతశకిత సంపన్నుడు. వేదాంత వేద్యుడు, ధర్మస్వరూపుడు, భగవంతుడైన దేవదేవుని సేనలో వైకుంఠంలోని ప్రతివారు నిమగ్నులై ఉంటారు. సదా శ్రీ హరినామ సంకీర్తనమే వినపడుతూంటుంది. వైకుంఠంలో ఉద్యాన వనం దని పైన తెలుసుకొన్నాము. ఆ ఉద్యానవనం పేరు “నైశ్రేయసం” ఆనం దాన్ని ఇస్తు మోక్షాన్ని ముర్తీభవించేదిగా ఉంది. ఆ వనంలో ఎన్నెన్నో కల్పవృక్షాలు, స్వేచ్ఛగా పెరిగి పూల సుగంధం వాసనలతో పండ్లతో శోభాయమానంగా ఉంది. అన్ని ఈతువులలో శోభిల్లుతూ శ్రీహరి భక్తుల కోర్కెలు కారతలేకుండా తరుస్తూ ఉంది. వసంత ఋతువులో కొల్లలుగా విరబూసిన మొల్లపూలు సుగంధంతో కూడిన మకరందం బిందువులను ఆందలి మందమారుతలు నలు మూలల వెదజల్లుతూ ఉంటాయి. తమ తమ రమణీయ మణులతో కలిసి విహరించే గంధర్వులు. ఆనతేనె సోనలకు సంతోషపడి, మైమరచి, మహానుభావుడైన విష్ణుదేవుని కథలు చెప₹కోవడం, గనాలాపన చేయడం జరుగుతోంది. ఆనందం అంతరంగాల్లో పొంగిపొరలేటట్లు ధ్వనులు చేస్తూ రంగు రంగుల పావురాలు, హంసలు, చిలుకలు, కోకిలలు, వాన కోయిలలు, తీతువు పిట్టలు, నెమళ్ళు, చక్రవాకలు మొదలైన పఓలు కోలాహలాన్ని మించి, కమలాక్షుని కథాగానాలు అఖండంగ జరుపుతున్నట్లు గండుతుమ్మెద గుంపులతో, నిండిన మేలు జాతిపూల తీగలు కన్నలు విందు చేస్తుంటాయి. వందనీయ చరిత్రుడైన వైకుంఠధాముని కంఠంలో వనమాలికగా విలసిల్లడానికి తులసి ఎంతటి తపస్సు చేసిందో! అని ఆనందంతో అభినందిస్తు న్నట్లు మంచి గందపు చెట్లు, మందరాలు, మల్లెలు, పొన్నలు, పోగడలు, కలువలు, పారిజాతాలు, గుత్తుగుత్తులుగా పూసి తులసీ వనమాలలతో కలిసి సుగంధాలు విరజిమ్ముతున్నాయి. ఒత్తుగా పూచిన పూలగుత్తులు వెదజలెల పొందరిండ్లలో ఎత్తైన స్తనకుంబాల భారానికి కొందరు సుందరీ మణులు విహరిస్తూ ఉంటారు. ఆ లతంగులు నీలి రంగు పట్టు చీరలు కట్టుకొని, బంగారు గజ్జెల ఒడ్డాణాలు సింగారించుకుని, ఉన్నందున వచ్చే సౌందర్యం చూసి, వారితో శృంగార క్రీడావిలాసాలను ఆశించిక వారితో కలిసి గంధర్వులు, హరిభక్తులు, గోవింద చరణారవిందసం సేవనం వల్ల సంప్రాపితంచిన, పుణ్యం వల్ల నవరత్నాలతో చెక్కిన చక్కని బంగారు విమానాలు ఎక్కి వైకుంఠంలోని సౌందర్యం మూర్తీభవించినట్లుగా, ఘల్లు ఘల్లుమనే మణులు చెక్కనకలి అందాలు మ్రోగుతుండగ, తన హృదయనాదుడైన శ్రీహరి మందిరంలో సంచరిస్తూ ఉంటుంది. ఆ ఇందిరా సుందరి తన వనంలో పరిమళాలు వెదజల్లె తులసీదళాలతో దండను కటెట వైకుంఠ నాథున్ని పాద పద్మాలకు అర్పించుతూ ఉంటుంది. ఆ సమయంలో శ్రమబిం ధువుల వల్ల నుదుటిపై ఉన్న కస్తూరి తిలకం కరిగి అంటుకొని కదులుతున్న ముంగురులతో నువ్వు పువ్వు వంటి చక్కదనాల ముక్కెరతో ముద్దులు



మూటకట్టినట్లు కనపడే ఆమె ముఖ పద్మం అచటి కోనేటి నీటిలో ప్రతిబింబిస్తూ కోనేటికే సొగసు తెచ్చింది. అప్పుడామె నీలమేఘశ్యాముడైన పరందాముడు తన ముఖాన్ని ముద్దాడుతున్నట్లుగా భ్రమించి సిగ్గుతో తల వంచుకొంటుంది. ఈ విధంగా హృద్యాతి హృద్యమైన ఆ ఉద్యానవనం- పుణ్యానికి ఆస్థానమై, సుకృతంకు మూలస్థనామై వెలుగొందుతూ ఉంటుంది. విష్ణుసేవకు విముఖ-ులైనవారు, ఇతర లౌకిక విషయాలతో, సతమతమయ్యే మనసు కలవారు పాపపు నడవడి కలవారు, నరకహేతువులైన దుష్కర్మలు చేస్తూ చెడు కథలయందు, విషయాల యందు, ఆసక్తి కలిగి మెలిగే వారు, భగవంతుని పాద పద్మాలను సేవించే భక్తులు ఉండే ఆ పవిత్ర ప్రదేశానికి ప్రవేశం ఉండదు కాక ఉండదు. నారాయణుని దివ్య మంగళ లీలా విలాసాలతోను, పలుమార్లు తలుస్తూ ఆలపించడం వల్ల పెల్లుబికిన ఆనంద భాష్పాదులు చెక్కిళ్ళపై జారి, కంఠం గద్గదమై, మేను పులకించినవారు, వైరాగ్య భావనతో భజించినవారు. అహంకారాన్ని దూరంగా త్యజించిన వారు, పుణ్యాత్ములకు పుట్టనిల్లు అయిన వైకుంఠంలో ఉంటారు. లోకోత్తరమైన వైకుంఠపురమే ఒక సరోవరం దివ్యత్వం దీపించే బంగారు మంటపాలలో, గోపురాలతో, మేడలతో, కూడిన మహామందరిమే వన్నెతో వెలుగొంగుతూ ఉంది. ఆ సరస్సు నడుమ ఉన్న పద్మం ఆ మందిరాం మధ్య భాగాన ఉన్న ప్రకా శించే ఆదిశేషుడే తామరదుదుద. శేషతల్పంపై శయనించి ఉన్న మాధవుడే తుమ్మెద. ఈ విధంగా మహావిష్ణువుని నశించే వైభవోపేతమైన శోభిల్లే వైకుంఠాన్ని సనకసనంధదాదులు తమ యోగశక్తి వల్ల అంత సందర్శించారు. వైకుంఠంలో ఎటువంటి వారికి ప్రవేశము ఉంటుందో తెలుసుకొన్నాము కదా! మనం కూడా ఆ దిశగా వెళ్ళడానికి తగిన మార్గం చూపించమని ఆ శ్రీహరినే శరణాగతి వేడుకుందాము.

**కొలనుపాక కుమారస్వామి,**
**9963720669**



## ముక్కోటి



సంస్కృతంలో ‘కోటి’ అంటే ‘విధము’, ‘వర్గము’ అనే అర్థాలున్నాయి,‘ఉచ్ఛ కోటి’ అంటే ఉచ్ఛ మైన వర్గానికి చెందినవారని అర్థం. ‘సప్త కోటి బుద్ధులు’ అనే పదం బౌద్ధంలో ఉంది.. ఏంటే ఏడుగురు ప్రధాన బుద్ధులు అని అర్థం. యజుర్వేజం, అథర్వణ వేదం ప్రకారం దేవతలను 33 విధాలుగా వర్గీకరించారు. వీరినే త్రింశతి కోటి దేవతలు అంటారు. హిందూ ధర్మ శాస్త్రాలు, బౌద్ధంలోనే కాదు..పార్శీ గ్రంథాల్లోనూ దేవతలను 33 వర్గాలని పేర్కొన్నారు. హిందూమతంలో చెప్పే ఆ ముక్కోటి దేవతలు ఎవరెవరంటే...

**ఏకాదశ రుద్రులు :** పరమేశ్వరుడు 11 అవతారాల్లో ఏకాదశ రుద్రుడిగా దర్శనమిస్తాడు. రుద్రనమకంలో ఓ శ్లోకంలో ఏకాదశ రుద్రలు పేర్లున్నాయి..

**ఓంనమస్తేస్తు భగవన్ విశ్వేశ్వరాయ మహాదేవాయ**
**త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాగ్నికాలాయ**
**కాలాగ్నిరుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ**
**సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయనమః”**

1. విశ్వేశ్వరుడు 2.మహాదేవుడు 3. త్ర్యంబకుడు 4.త్రిపురాంతకుడు 5.త్రికాగ్నికాలుడు 6.కాలాగ్నిరుద్రుడు 7.నీలకంఠుడు 8.మృత్యుంజయుడు 9.సర్వేశ్వరుడు 10. సదాశివుడు 11. శ్రీమన్మహాదేవుడు

**ద్వాదశ ఆదిత్యులు :** హిందూ పురాణాల ప్రకారం అదితి - కశ్యపుని 12 మంది పుత్రులను ద్వాదశఆదిత్యులు అంటారు. ఏడాదిలో 12 నెలల్లో సూర్యుడు ఉండే స్థితులను బట్టి ద్వాదశ ఆదిత్యుల పేర్లతో వర్ణించారు.

**మహాభారతం ఆదిపర్వంలో శ్లోకం ప్రకారం ద్వాదశ ఆదిత్యుల శ్లోకం**
**ధాతా మిత్రః ఆర్యమా శక్రో వరుణ స్త్వంశ ఏవచ**
**భగో వివస్వాన్ పూషా చ, సవితా దశమస్తథా**
**ఏకాదశస్తథా త్వష్టా, ద్వాదశో విష్ణురుచ్యతే**
**జఘన్యజస్తు సర్వేషా మాదిత్యానా గుణాధికః**

ధాత, మిత్ర, ఆర్యమ, శక్ర, వరుణ, అంశ, భగ, వివస్వాన్, పూష, సవిత, త్వష్ట, విష్ణువు.. 12 నెలల్లో నెలకో పేరు

**అష్టవసువులు :** గంగాదేవికి - శంతనుడికి జన్మించిన ఎనిమిది మంది సంతానమే అష్టవసువులు. శాపవశాత్తు వీళ్లంతా మానవ జన్మ ఎత్తాల్సి వచ్చింది. వారి పేర్లు ఆపుడు, ధృవుడు, సోముడు, ధరుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యుషుడు, ప్రభాసుడు. ఓసారి వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి వెళ్లిన అష్టవసువులు అక్కడ కామధేనువిని చూసి అది కావాలని కోరారు. వశిష్ఠులు స్టని ఆశ్రమానికి వెళ్ళి, అక్కడ కామధేనువు వంటిదైన నందిని అనే ఆవును చూసి, అది తమకు కావాలని కోరారు. వశిష్ఠ మహర్షి తిరస్కరించడంతో దానిని అపహరించారని అనుకున్నారు. అది గ్రహించిన వశిష్ఠ మహర్షి భూలోకంలో జన్మించమని శపించారు. శాపవిమోచనం కోసం వేడుకోగా.. ప్రభాసుడు మినహా మిగిలినవారంతా పుట్టిన వెంటనే మరణించి పూర్వ రూపానికి వస్తారని చెబుతాడు. అలా శంతనుడితో కలసి తనకు జన్మించిన సంతానాన్ని గంగలో పడేస్తుంటుంది గంగాదేవి. చివరకు జన్మించిన ప్రభాసుడే భీష్ముడు. ఎందుకు బిడ్డలను నీటిపాలు చేస్తున్నావని శంతనుడు ప్రశ్నించడంతో భీష్ముడిని శంతనుడికి అప్పగించి వెళ్లిపోతుంది గంగ.

**అశ్వినీ దేవతలు :** పురాణాల ప్రకారం అశ్వినీ దేవతలు కవలలు. సూర్యునికి - సౌంజ్ఞకి అశ్వ రూపంలో ఉండగా జన్మించిన సంతానం. పాండవులలో నకులుడు, సహదేవుడు అశ్వినీదేవతల కలిగిన సంతానమే. ఆశ్వినిదేవతలు దక్ష ప్రజాపతి నుంచి ఆయుర్వేదం నేర్చుకుని ఇంద్రుడికి నేర్పించారని చెబుతారు. వీరిసోదరి అయిన ఉష..నిత్యం బ్రహ్మ మహూర్తంలో మేల్కొలుపుతుందట. ఆ తర్వాత రథాన్ని అధిరోహించి ప్రయాణిస్తారని పురాణ వర్ణన. వీళ్లంతా వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తరద్వారం గుండా వెళ్లి శ్రీహరిని దర్శించుకుంటారు...అనంతరం విష్ణువుతో కలసి భూలోకాని వస్తారని చెబుతారు.

## టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా రోహిత్ శర్మ

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. వరుసగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల్లో భారత్ ఓడిపోవడం, హిట్‌వ ్యాన్ అటు సారథిగా, ఇటు బ్యాటర్‌గా అట్టర్ ఫ్లాప్ అవడంతో అతడిపై విమర్శల జడివాన కురుస్తోంది. రోహిత్ పనైపోయింది.. ఇక అతడ్ని టీమ్‌లో నుంచి తీసేయండనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. హిట్‌మ్యాన్ గౌరవప్రదంగా పక్కకు జరిగి.. కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో రోహిత్‌ను టీమిండియా ఫీల్డిం గ్ కోచ్‌గా నియమించడం హాట్ టాపిక్‌గా మారింది. చాంపియన్స్ ట్రోఫీ-2025 నుంచి కోచ్‌గా పగ్గాలు చేపట్టాలని ఆదేశించారు. అసలు రోహిత్ ఫీల్డింగ్ కోచ్‌గా రావడం ఏంటి? అతడు రిటైర్మెంట్ కాలేదు.. అప్పుడే కోచింగ్ రెస్పాన్సిబిలిటీస్ తీసుకోవడం ఏంటి? అనేదేగా మీ సందేహం. దివ్యాంగుల చాంపియన్స్ ట్రోఫీ 2025కి త్వరలో తెరలేవనుంది. జనవరి 12 నుంచి ఈ మెగా టోర్నీ జరగనుంది. శ్రీలంకలోని కొలంబో వేదికగా ఈ టోర్నీలోని మ్యాచులను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనే భారత జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా రోహిత్ శర్మను నియమించారు. టీమిండియా కెప్టెన్ హిట్‌మ్యాన్.. ఈ రోహిత్ ఒకరు కాదు. ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపికైన రోహిత్ కూడా గతంలో ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం గమనార్హం. 2019 నుంచి 2020 మధ్య అతడు భారత జట్టు తరఫున ఇంటర్నేషనల్ లెవల్‌లో ఆదరగొట్టాడు. అయితే గాయం కారణంగా అతడు క్రికెట్ ఆడటం మానేశాడు. ఆ తర్వాత సైడ్‌ఆర్మ్ స్పెషలిస్ట్‌గా, ఫీల్డింగ్ కోచ్‌గా కొత్త కెరీర్‌ను మొదలుపెట్టాడు.



# ఇంగ్లండ్ సిరీస్‌తో జట్టులోకి షమీ రీఎంట్రీ!





టీమ్‌ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్తో వన్డే సిరీస్కు టీమ్‌ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్తో సిరీస్తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది.

**వైద్య బృందం పర్యవేక్షణలో :** కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్కోట్లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట.

**జనవరి 12న సెలక్షన్‌కమిటీ సమావేశం :** ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22-ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది.

**ఏడాదికిపైగా జట్టుకు దూరం :** టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ, మోకాలిలో వాపు రావడం వల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడం వల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్ సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఒకే ఓవర్‌లో 7 బౌండరీలు

### బాదుడుకు కేరాఫ్ అడ్రస్ తమిళనాడు బ్యాటర్ ఎన్ జగదీశన్



ఒకే ఓవర్‌లో మూడ్నాలుగు ఫోర్లు కొట్టడం కామనే. 6 బంతుల్లో 6 బౌండరీలు కొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఒక బ్యాటర్ మాత్రం సింగిల్ ఓవర్‌లో ఏకంగా 7 ఫోర్లు బాదేశాడు. బౌలర్ బెండు తీశాడు. బౌలర్ అమాంతం బౌండరీ నుంచి పరిగెత్తుకురావడం, బంతులు వేయడం.. బ్యాటర్ బుల్లెట్ పేస్‌తో దాన్ని మళ్లీ బౌండరీ లైన్‌కు పంపడం.. ఆ ఓవర్ మొత్తం ఇదే తంతు. ఎక్కడ వేసినా, ఎంత వేగంతో వేసినా, లైన్ అండ్ లెంగ్త్ మార్చినా పిచ్ మీద పడిన వెంటనే దాన్ని ఫోర్ లైన్‌కు పంపిస్తూ ఆశ్చర్యపరిచాడా బ్యాట్స్‌మన్. మరి.. ఎవరా ఆటగాడు? ఏ మ్యాచ్‌లో ఇది చోటుచేసుకుంది? అనేది ఇప్పుడు చూద్దాం..

విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతం చోటుచేసుకుంది. తమిళనాడు-రాజస్థాన్ మధ్య జరుగుతున్న ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సింగిల్ ఓవర్‌లో ఏకంగా 7 బౌండరీలు నమోదయ్యాయి. తమిళనాడు ఇన్నింగ్స్ సమయంలో అమన్ సింగ్ వేసిన రెండో ఓవర్‌లో తొలి బంతి వైడ్‌గా వేయగా అది బౌండరీ వెళ్లింది. ఆ తర్వాతి 6 బంతులను ఫోర్లుగా మలిచాడు తమిళనాడు బ్యాటర్ ఎన్ జగదీశన్. వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీకి తరలించాడు. గ్రౌండ్ నలుమూలలా షాట్లు కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్స్.. వాటే బ్యాటింగ్ అంటూ అతడ్ని మెచ్చుకుంటున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ 267 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఛేజింగ్ మొదలుపెట్టిన తమిళనాడు ఇప్పుడు 32 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 167 పరుగులతో ఉంది. జగదీశన్ 52 బంతుల్లో 65 పరుగులు చేసి ఔట్ అయ్యాడు.




# ఇండియా VS పాక్ మ్యాచ్ క్యాన్సిల్

టోర్నమెంట్ ఏదైనా స్పోర్ట్స్ లవర్స్ మాత్రం భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసమే ఎదురుచూస్తుంటారు. ఏ ఆటలోనైనా దాయాదులు భారత్-పాకిస్థాన్ తలపడుతున్నాయంటే లక్షలాది ప్రేక్షకులు టీవీలకు అతుక్కుపోతుంటారు. మరి కొంతమంది ఫోన్లలో వీక్షిస్తుంటారు. అలా ఈ జట్ల మధ్య త్వరలోనే జరగాల్సిన హైవోల్టేజ్ మ్యాచ్ కోసం క్రీడా ప్రియులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే వారందరికీ నిరాశే మిగలనుంది! ఆ టోర్నమెంట్లో ఇండియా- పాక్ మ్యాచ్ రద్దు అయ్యింది. మరి అది ఏ టోర్నీ? రద్దుకు గల కారణాలేంటంటే?భారత్ వేదికగా జనవరి 13న ఖోఖో ప్రపంచకప్ ప్రారంభం కానుంది.

జనవరి 13న దిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈ మెగా ఈవెంట్ ఓపెనింగ్ సెర్మనీ గ్రాండ్గా జరగనుంది. ఇక అదే రోజు 13న భారత్- పాకిస్థాన్ మహిళల జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ మహిళల జట్టు భారత్కు రాలేకపోతోంది. ఈ మేరకు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటన విడుదల చేసింది.

**తప్పని నిరాశ :** 2025 ఖోఖో ప్రపంచ కప్ తొలి ఎడిషన్‌లో పాకిస్థాన్ పాల్గొనదని కేకేఎఫ్ఐ తాజాగా వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం జనవరి 13న భారత్- పాకిస్థాన్తో తలపడాల్సి ఉంది. కానీ, వీసా సమస్యల కారణంగా పాకిస్థాన్, భారత్కు రాలేకపోతోంది.దీంతో తొలి మ్యాచ్లో భారత్, నేపాల్ ను ఢీకొట్టనుంది. ఈ మేరకు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. ఖోఖో ప్రపంచకప్నకు 40 జట్లకు బదులు 39 పాల్గొంటున్నాయని అందులో తెలిపింది.

**పాకిస్థాన్ దూరం! :** 'ఖోఖో ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని ఆశించాం. కానీ, అలా జరగలేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్ ప్లేయర్ల వీసా దరఖాస్తు ఆమోదించలేదు. దీంతో దాదాపు వారు ఖోఖో ప్రపంచకప్లో ఆడడం కష్టమే' అని ఖోఖో ప్రపంచ కప్ సీఓఓ గీతా సుడాన్ తెలిపారు.

**సంబంధాలు దెబ్బతినే అవకాశం! :** ఖోఖో ప్రపంచ కప్ మొదటి ఎడిషన్‌కు పాకిస్థాన్ దూరమవ్వడం ఇరుదేశాల మధ్య క్రీడా సంబంధాలు మరింత దెబ్బతినే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే దాయాది దేశం పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్‌ఇండియా వెళ్లబోదని బీసీసీఐ తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో టోర్నీని ఐసీసీ హైబ్రిడ్ మోడల్ లో నిర్వహించేందుకు ముందుకొచ్చింది. ఇప్పుడు వీసా సమస్యలతో భారత్లో జరిగే ఖోఖో ప్రపంచకప్నకు పాకిస్థాన్ రాలేకపోవడం గమనార్హం.

కాగా, మన క్రీడ ఖోఖో అంతర్జా తీయ స్థాయిలో మరో ప్రతిష్ఠాత్మక అడుగు వేయబోతోంది. ఖోఖో విభాగంలో తొలిసారి ప్రపంచకప్ నిర్వహించబోతున్నారు. ఈ మెగా టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వనుంది. జనవరి 13 నుంచి 19 వరకు దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ ప్రపంచకప్ జరగనుంది.

# ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఔట్..

### సారథిగా హార్దిక్ పాండ్యానే ఫిక్స్?



ఐపీఎల్ 2025 మార్చి 14 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం, గత ఏడాది నవంబర్‌లో జరిగిన మెగా వేలం సమయంలో అన్ని ఫ్రాంచైజీలు తమ జట్టులను సిద్ధం చేశాయి. గత కొన్ని సీజన్లలో ప్రదర్శన పరంగా పెద్దగా విజయం సాధించలేకపోయిన ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కూడా సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈసారి కూడా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ పగ్గాలు చేపడతాడని వేలం తర్వాత ఎంఐ ప్రకటించింది. హార్దిక్ 2024 సంవత్సరంలో కూడా కమాండ్ తీసుకున్నాడు. కానీ, జట్టు ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ఈ కారణంగా, అతనిని తొలగించవచ్చని చర్చ జరిగింది. అయితే, ఫ్రాంచైజీ మరోసారి ఈ స్టార్ ఆల్ రౌండర్‌పై విశ్వాసం ఉంచింది.

అయితే, ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025లో తమ తొలి మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా లేకుండానే మైదానంలోకి దిగాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐపీఎల్ చివరి సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా హార్దిక్ ఒక మ్యాచ్‌లో నిషేధానికి గురయ్యాడు. అతని జట్టు చివరి లీగ్ మ్యాచ్ తర్వాత అతనిపై ఈ నిషేధం విధించారు. దీని కారణంగా అతను 18వ సీజన్‌లో ముంబై కోసం తన మొదటి మ్యాచ్ ఆడలేడు. ఇటువంటి పరిస్థితిలో, కెప్టెన్సీ బాధ్యతను ఎవరు నిర్వహిస్తారోనని అంతా ఎదురుచూస్తున్నారు. తొలి మ్యాచ్‌లో కెప్టెన్‌గా కనిపించేందుకు సిద్ధమైన ముగ్గురు ఆటగాళ్లను ఓసారి చూద్దాం..

**రోహిత్ శర్మ..**

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ అదృష్టాన్ని మార్చిన ఘనత రోహిత్ శర్మదే. రోహిత్ నాయకత్వంలో ముంబై ఇప్పటివరకు తన ఐదు టైటిల్‌లను గెలుచుకుంది. అయితే, గత సీజన్‌లో రోహిత్ ఈ బాధ్యత నుంచి తప్పించారు. దీని కారణంగా చాలా మంది క్రికెట్ నిపుణులు, అభిమానులు సంతోషంగా లేరు. ఇటువంటి పరిస్థితిలో, హార్దిక్ లేకపోవడంతో, రోహిత్‌కు మరోసారి కమాండ్ బాధ్యతలు ఇవ్వవచ్చు అని అంటున్నారు..

**జస్ప్రీత్ బుమ్రా..**

ముంబై ఇండియన్స్‌కు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కూడా కెప్టెన్సీ లిస్టులో ఉన్నాడు. ఐపీఎల్‌లో బుమ్రా ఇంకా కెప్టెన్సీ రుచి చూడలేదు. కానీ, అతను టెస్టుల్లో టీమిండియాకు నాయకత్వం వహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో హార్దిక్ తొలి మ్యాచ్‌కు దూరమైతే బుమ్రా రూపంలో ఎంఐకి మంచి అవకాశం ఉంది.

**. సూర్యకుమార్ యాదవ్.**

ఈ జాబితాలో బలమైన పోటీదారు సూర్యకుమార్ యాదవ్. సూర్యకుమార్ ప్రస్తుతం భారత టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను %ఖూా% 2023లో ఒక మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌కు కూడా కెప్టెన్‌గా ఉన్నాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ తనను తాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా నిలబెట్టుకున్నాడు. ఈ కారణంగా సూర్య నాయకత్వ బాధ్యతలు తీసుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, హార్దిక్ తప్పుకుంటే అతను మరోసారి ఈ పాత్రలో కనిపించవచ్చు.

## 'హ్యాట్రిక్‌ల స్టార్'కు ఛాన్స్ ఇవ్వరా?

### భారత మాజీ క్రికెటర్ దీప్‌దాస్ గుప్తా ప్రశ్న



పాకిస్థాన్ ఆతిథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పుడంతా బుమ్రా, షమీ ఫిట్‌నెస్ గురించే చర్చ. స్క్వాడ్‌లో ఎవరు ఉంటారు? రోహిత్ సారథ్యంలోనే వెళ్తామా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. కానీ, భారత వన్డే చరిత్రలో రెండు సార్లు హ్యాట్రిక్ వికెట్లు తీసిన బౌలర్ కుల్‌దీప్‌యాదవ్ గురించి ఎక్కడా చర్చ లేకపోవడం గమనార్హం. మరి ఈ చైనామన్ బౌలర్‌కు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? లేవా? అనేది సగటు క్రికెట్ అభిమాని మదిలో మెదిలే సందేహం. బీసీసీఐ వర్గాలు మాత్రం సెలక్టర్ల దృష్టిలో కుల్‌దీప్ ప్రస్తుతానికి లేడని.. అయితే నిరంతరం గమనిస్తున్నామని వెల్లడించాయి. ఈ క్రమంలో కుల్‌దీప్ భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత దీప్‌దాస్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశాడు.

"భారత జట్టులో కుల్‌దీప్ యాదవ్‌కు స్థానం కల్పించాలి. ప్రత్యర్థి టెయిలెండర్లను త్వరగా ఔట్ చేయాలంటే జట్టులో మణికట్టు స్పిన్నర్ అవసరం. అందుకే, కుల్‌దీప్ లాంటి బౌలర్‌కు మద్దతుగా నిలవాలి. అతడు వన్డేల్లో రెండు హ్యాట్రిక్‌లు తీసిన ఆటగాడు. భారత్ తరఫున అత్యధిక హ్యాట్రిక్‌లు పడగొట్టిన స్పిన్నర్. దుబాయ్ పిచ్‌లపై నాణ్యమైన ప్రదర్శన చేయగలడు" అని దీప్‌దాస్ గుప్తా వెల్లడించాడు.

ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్నాడు. గజ్జల్లో గాయం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నాడు. అయితే, తన ఫిట్‌నెస్‌కు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా తరచూ షేర్ చేసుకున్నాడు. మరో రెండు లేదా మూడు రోజుల్లో ఇంగ్లండ్‌తోపాటు ఛాంపియన్స్ ట్రోఫీకి భారత స్క్వాడ్‌ను సెలక్టర్లు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మేనేజ్‌మెంట్ నమ్మకంగా లేనట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. గత ఆసీస్ పర్యటనలో గొప్ప ప్రభావం చూపించలేదు. అందుకే, అక్షర్ పటేట్‌తోపాటు కుల్‌దీప్ యాదవ్‌కు మేనేజ్‌మెంట్ ఛాన్స్ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరోవైపు వీరిద్దరికి రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి గట్టి పోటీనివ్వనున్నారు. యుజ్వేంద్ర చాహల్‌ను పరిగణనలోకి తీసుకోవడం కష్టమే.

## రోహిత్ ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాలి

### ఎలా బయటపడాలో కోహ్లీకి తెలుసు

### మాజీ క్రికెటర్ నవజ్యోత్ సిద్ధూ వ్యాఖ్యలు



ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమైన భారత క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. సీనియర్లుగా ఉన్న వీరిద్దరూ జట్టును ముందుండి నడిపించాలి. కానీ, తడబాటుకు గురై తేలిగ్గా వికెట్లను సమర్పించారు. రోహిత్ కంటే విరాట్ కాస్త నయం అనిపించాడు. కనీసం ఒక్క సెంచరీ అయినా బాదాడు. రోహిత్ మాత్రం కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తీసిన 32 వికెట్ల కంటే కూడా రోహిత్ చేసిన పరుగులే తక్కువని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో కామెంట్లు వచ్చాయి. అయితే, మాజీ క్రికెటర్ నవ్జ్యోత్ సిద్ధూ మాత్రం సీనియర్ ఆటగాళ్లను వెనకేసుకొచ్చాడు. ఒక్కసారి పుంజుకొంటే మాత్రం వారిని ఆపడం ఎవరి తరమూ కాదని వ్యాఖ్యానించాడు. అయితే, అందుకోసం అదనంగా శ్రమించాలని సూచించాడు.

"విరాట్ కోహ్లీ కెరీర్లో 80 సెంచరీలు చేశాడు. టెస్టుల్లోనే దాదాపు 10వేలకుపైగా పరుగులు సాధించాడు. అతడికి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇంటికి వెళ్లి.. ఆసీస్ పర్యటనలో ఆడినప్పుడు ఉన్న వీడియోలను చూడాలి. ఎలా బ్యాటింగ్ చేశాననేది తెలుస్తుంది. తప్పు ఎక్కడ జరిగిందనేది అర్థం చేసుకోవాలి. దానికి సమస్య ఏంటనేది తెలుసుకోవాలి. రోహిత్ విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. కోహ్లీతో పోలిస్తే టెక్నిక్పరంగా రోహిత్ పరిస్థితి దారుణంగానే ఉంది. తొలుత రోహిత్ తన ఫిట్నెస్పై దృష్టిపెట్టాలి. అతడు అద్భుతమైన ప్లేయర్. రోహిత్తో ఐపీఎల్ సమయంలో ఓ 20 నిమిషాలు మాత్రమే మాట్లాడా. స్వచ్ఛమైన బంగారంలాంటి వ్యక్తి. ఇప్పుడు ఆసీస్ పర్యటనలో సరిగ్గా ఆడలేదు. కానీ, టీ20 ప్రపంచ కప్లో మిచెల్ స్టార్క్ బౌలింగ్లో మూడు సిక్సు కొట్టిన విధానం సూపర్. దానిని ఎవరైనా మరిచి పోగలరా? అతడూ మనిషే. క్రికెటర్కు ఫిట్నెస్, ఫామ్ సమస్యలు తప్పవు. అయితే, మునుపటి కంటే ఎక్కువగా సాధన చేస్తే మెరుగు కావడం ఖాయం" అని సిద్ధూ తెలిపాడు.

**ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో..**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తుది జట్టులో ఉండటం ఖాయంగానే తెలుస్తోంది. ఇదే చివరి ఐసీసీ ట్రోఫీ అయినా ఆశ్చర్యం లేదని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది ఉండగా.. వన్డే ప్రపంచ కప్ 2027లో ఉంది. అప్పటి వరకు ఇద్దరూ ఉండటం కష్టమే.

## మళ్లీ పెళ్లి చేసుకోవాలనుంది

### శిఖర్ ధావన్



టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ఆయన చేష్టలతో మైదానంలో నవ్వులు పూయించేవాడు. అప్పుడప్పుడు స్టెప్పులేస్తూ ప్రేక్షకుల్ని ఉత్సాహపరిచేవాడు. సామాజిక మాధ్యమాల్లోనూ చురుగ్గా ఉంటాడు. సరదా వీడియోలను పోస్టు చేస్తుంటాడు. తాజాగా తన తండ్రి మహేంద్ర పాల్ ధావన్తో జరిగిన ఓ సరదా సన్నివేశాన్ని శిఖర్ ధావన్ ఇన్స్టాగ్రామ్లో పోస్టు చేశాడు. ప్రస్తుతం అది వైరల్గా మారింది. ఇంతకీ వీడియోలో ఏముందంటే..

మహేంద్ర పాల్ దగ్గరికి వెళ్లిన ధావన్.. ' నాన్నా.. నాకు మళ్లీ పెళ్లి చేసుకోవాలనుంది' అని అంటాడు. దానికి కౌంటర్గా.. 'తొలిసారి పెళ్లి చేసినప్పుడే.. నీకు హెల్మెట్ పెట్టి చేశాం' అంటూ నీ ముఖానికి పిల్లనెవడు ఇస్తాడురా..అనే అర్థంలో చురకలు అంటించాడు మహేంద్రపాల్. చేసేదేం లేక అతడివైపు అదో రకంగా చూస్తూ సోఫాలో కూర్చుండిపోతాడు ధావన్. ప్రస్తుతం ఈ రీల్ వైరల్ అవుతోంది.

2023లో ధావన్కు, ఆయన భార్య అయేషా ముఖర్జీకి విడాకులైన సంగతి తెలిసిందే. అప్పటికి రెండేళ్ల క్రితమే తాము విడిపోతున్నట్టు ధావన్ దంపతులు ప్రకటించారు. ఈ క్రమంలోనే తన భార్య మానసికంగా వేధిస్తోందని ఆరోపిస్తూ.. ధావన్ దిల్లీలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. పలుమార్లు విచారించిన న్యాయస్థానం వారిద్దరికీ విడాకులు మంజూరు చేసింది. ఆస్ట్రేలియాకు చెందిన బాక్సర్ ఆయేషా ముఖర్జీని ధావన్ 2012లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ కుమారుడున్నారు. అయితే, వీరి మధ్య మనస్పర్థలు రావడంతో 2020 నుంచి దూరంగా ఉన్నారు. ధావన్ నుంచి తాను విడిపోతున్నట్లు 2021లో ఆయేషా ఇన్స్టా వేదికగా ప్రకటించింది. ఆమెకు అంతకు ముందే పెళ్లి అయి భర్త నుంచి విడిపోయింది. మొదటి భర్త ద్వారా ఆమెకు ఇద్దరు కుమార్తెలున్నారు.

# 'బూమరాంగ్' టెర్రిఫిక్ ఫస్ట్ లుక్



వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న నందమూరిబాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?**

2015 లో తెలుగులో నా సినీ ప్రయాణం మొదలైంది.

## 'డాకు మహారాజ్' అద్భుతంగా ఉంటుంది

ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**అఖండ, డాకు మహారాజ్, అఖండ-2.. బాలకృష్ణతో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?**

బాలకృష్ణతో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్ ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.

**డాకు మహారాజ్ లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామరస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్రను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?**

బాబీ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. బాబీ అద్భుతమైన దర్శకుడు. మంచి మనిషి. సెట్స్ లో చాలా కూల్‌గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?**

బాలకృష్ణకి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు. సెట్స్ లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

### భారతదేశపు మొట్ట మొదటి ట్రైనింగ్ ఫిల్మ్ అకాడమీ

## "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ"



గూఢచారి, కార్తికేయ2, వెంకీ మామ, ఓ బేబీ, దమాకా లాంటి బ్లాక్ బస్టర్స్‌తో, ప్రొడ్యూసర్ T.G. విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో దూసుకెళ్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. ట్రైనింగ్ ఇవ్వ డానికి బిజినెస్ చేసే ఈ కాలంలో, ఫిల్మ్ కోర్స్‌లు ద్వారా నేటి యువతకి మేము ఉన్నామని భరోసా ఇస్తూ ఉచిత శిక్షణ కల్పించి టాలెంటెడ్ పీపుల్‌ని పరిచయం చేయడమే ప్రధాన లక్ష్యం. భారత దేశంలో మొట్ట మొదటి సారిగా ట్రైనింగ్ ఫిల్మ్ అకాడమీ హైదరాబాద్, బెంగళూరులో ప్రారంభించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఫౌండర్ & చైర్మన్ టి.జి.విశ్వప్రసాద్‌కి ఈ ఘనత దక్కుతుంది. చైర్‌ఉమెన్ టి.జి. వందన ప్రసాద్...అధ్వర్యంలో, ప్రపంచ స్థాయి ట్రైనింగ్ సౌకర్యం మరియు భావితరాలకి మంచి భవిష్యత్తు అందించడానికి దిశా నిర్దేశగా అడుగులు వేస్తుంది. ప్రారంభించిన మొదటి రోజు నుంచే స్టూడెం ట్స్‌కు రియల్ ప్రాజెక్టులపై పని చేసే అవకాశం కల్పించడంతో పాటు, సెలెక్ట్ అయిన స్టూడెంట్స్ కు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఈ ఫిల్మ్ కోర్సులు పూర్తిగా ఉచిత శిక్షణ ఇస్తుంది.

## సోషల్ మీడియాలో నిధికి వేధింపులు



సోషల్ మీడియా ద్వారా తనను వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్ లో కంప్లైంట్ చేసింది హీరోయిన్ నిధి అగర్వాల్. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పంపిస్తున్నాడని కంప్లైంట్ లో నిధి పేర్కొంది. ఈ వ్యక్తి తనతో పాటు తనకు ఇష్టమైన వారిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నిధి అగర్వాల్ సైబర్ క్రైమ్ పోలీసులకు తెలిపింది. ఈ వ్యక్తి బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, సదరు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో కోరింది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు నిధి అగర్వాల్ కంప్లైంట్ తీసుకుని, విచారణ చేపట్టారు. కెరీర్ పరంగా నిధి అగర్వాల్‌కు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు.

## సంతృప్తికరంగా నా కెరీర్ సాగుతోంది



గీత రచయితగా తన ప్రస్థానం చాలా సంతృప్తికరంగా సాగుతోందని అన్నారు ప్రముఖ లిరిసిస్ట్ కేకే(కృష్ణకాంత్). గతేడాది రాసిన పాటలన్నీ ఛాట్ బస్టర్స్ కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ మూవీస్ కు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించే పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో లిరిసిస్ట్ గా తన అనుభవాలను పాత్రికేయులతో పంచుకున్నారు కేకే. గీత రచయితగా చాలా సంతృప్తిగా ఉన్నాను. గతేడాది నాకు అద్భుతంగా గడిచింది. మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. నేను ఉద్యోగం వదులుకుని పాటల రచయితగా పేరు తెచ్చుకోవాలని వచ్చిన లక్ష్యం నేరవేరిందినే సంతృప్తి కలుగుతోంది. నేను లాస్ట్ ఇయర్ రాసిన పాటలు, డబ్బింగ్ సినిమా పాటలతో సహా ఛాట్ బస్టర్స్ అయ్యాయి. మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుని వైరల్‌గా మారాయి. ఇటీవల పాన్ ఇండియా మూవీస్ కు ఎక్కువగా పాటలు రాస్తున్నాను. పాన్ ఇండియా మూవీస్ కు పాటలు రాయడం నాపై ఒత్తిడి పెంచడం లేదు. సలార్, రాధే శ్యామ్ లాంటి పాన్ ఇండియా మూవీస్ కు పాటలు రాసినప్పుడు తెలుగులో రాసిన పాటను, ఇంగ్లీష్ లోకి ట్రాన్స్ లేట్ చేసి దాన్ని ఇతర భాషల లిరిక్ రైటర్స్ కు పంపాలి. వాళ్లు అది చూసి వాళ్ల వెర్షన్ లో రాస్తారు.



పలు భాషలలో 34 చిత్రాలకు డీవోపీగా పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, %వీఎ%3 ఆర్ట్స్ బ్యానర్‌లపై లండన్ గణేష్, డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఫిల్మ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్‌ని నిర్వహిస్తోంది. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను విక్టరీ వెంకటేష్ లాంచ్ చేశారు. 'బూమరాంగ్' టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రం కర్మ ఇతివృత్తాన్ని రెండు సమాంతర కథాంశాలతో ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. ఈ టెర్రిఫిక్ ఫస్ట్ లుక్ లో అను ఇమ్మాన్యుయేల్ షాక్ స్థితిలో, ఆమె తల నుండి రక్తం కారుతూ, క్రిమినల్ మాన్షన్‌లో వెంబడిస్తున్నట్లు చూపిస్తుంది. ఈ చిల్లింగ్ ఎట్మాస్ఫియర్ కుక్కలు, నిర్జీవ శరీరాల ప్రజెన్స్ మరింత ఉత్కంఠను పెంచుతుంది.

## కథను నమ్ముకునే "తల్లి మనసు" తీశాం



"మంచి కథే సినిమాకు ప్రాణం. మొదట్నుంచి ఆ కథను నమ్ముకునే నేను సినిమాలను తీశాను.. "తల్లి మనసు" సినిమా కూడా ఇంటిల్లిపాది చేసేవిధంగా చక్కగా రూపుదిద్దుకుంది" అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య స్పష్టం చేశారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకత్వంలో ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ముత్యాల సుబ్బయ్య తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని తమ సంస్థ కార్యాలయంలో ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "ప్రముఖ హీరోలందరితో సినిమాలు చేశాను. దర్శకుడిగా 50 సినిమాలను తీశాను. మంచి కథలను ఎంచుకోవడమే కాదు వాటికి తగ్గ మంచి టైటిల్స్ పెట్టి, ప్రేక్షకుల ఆదరణతో నా సినీ ప్రయాణం సాగింది. నా యాభై సినిమాలలో అద్భుతమైన సక్సెస్ సినిమాలే కాదు కొన్ని ఫెయిల్యూర్స్ కూడా లేకపోలేదు. అయినప్పటికీ ఏ రోజు ఏదో ఒక సినిమా చేసెయ్యాలని, చుట్టేయాలని అనుకోలేదు. ఏదో ఒక కోణంలో సమాజానికి పనికి వచ్చే పాయింట్ తో పాటు సెంటిమెంట్, కామెడీ, డ్రామా వంటి అంశాలను మేళవించి సినిమాలు చేశాను. ఒక దశలో కొన్ని సెంటిమెంట్ సినిమాల కారణంగా నాకు సెంటిమెంట్ సుబ్బయ్య అని కూడా పేరొచ్చింది. నేను దర్శకుడిగానే 50 సినిమాలను చేశాను తప్ప నిర్మాతగా గతంలో ఏ సినిమాను తీయలేదు.

## ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'హత్య' - రవివర్మ



ప్రస్తుతం థ్రిల్లర్ జానర్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 'మధ' అంటూ సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్య బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతు న్నారు. ఈ చిత్రం జనవరి 24న రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాను మహాకాళ్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. గురువారం ఈ మూవీ టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ప్రముఖ నటుడు రవివర్మ చేతుల మీదుగా టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా... చిత్ర దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ "నా తొలి చిత్రం మధ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లిన మీడియాకు, ఆదరించిన అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు నేను హత్య సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. థ్రిల్లర్ జోనర్‌లోనే రెండో సినిమా కూడా చేస్తున్నాను. ఇది అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ గ్రిప్పింగ్‌గా, సీట్ ఎడ్జ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీగా అలరించేలా తెరకెక్కించాను. చాలా హార్డ్ వర్క్, ఎఫర్ట్స్ పెట్టి స్క్రీన్ ప్లే రాసుకుని చేసిన సినిమా ఇది. ఈ ప్రయాణంలో నాకెంతో సపోర్ట్ చేసిన నటీనటులు ధన్య బాలకృష్ణ, రవివర్మ, పూజా రామచంద్రన్ సహా అందరికీ థాంక్స్. నరేష్ అద్భుతమైన బీజీఎంను అందించాడు. అభిరాజ్ విజువల్స్ చక్కగా కుదిరాయి. అనిల్ ఎడిటింగ్ సినిమాను మరింత క్యూరియస్‌గా మార్చింది. మధ సమయంలో రవివర్మ నాకు పరిచయం అయ్యారు. కలిసి పని చేద్దామని అన్నారు. అంత మంచి నటుడు నన్ను అప్రోచ్ కాగానే నాకెంతో సంతోషమేసింది.

## మహేష్‌బాబు విడుదల చేసిన 'గాంధీ తాత చెట్టు'



దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. జనవరి 24న చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్, ప్రిన్స్ మహేష్‌బాబు తన సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. గాంధీ తాత చెట్టు ట్రైలర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. అందరి మనసులను హత్తుకునే సినిమాలా ఇది అనిపిస్తుంది. సుకృతికి మరియు ఈ సినిమా టీమ్ అందరికి నా అభినందనలు" అంటూ ప్రిన్స్ మహేష్‌బాబు తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ట్రైలర్ చూస్తుంటే " గాంధీ పేరు పెట్టుకున్న ఓ అమ్మాయి.. ఆయన బాటను, సిద్దాంతాలను అనుసరిస్తూ, తన తాతకు ఇష్టమైన చెట్టును, తన ఊరును ఎలా రక్షించుకుంది అనే కథాంశంతో సినిమా తెరకెక్కినట్లుగా తెలుస్తుంది.గాంధీగా సుకుమార్, కుమార్తె సుకృతి వేణి ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంది" అనిపిస్తుంది. ఈ సందర్భంగా ట్రైలర్ విడుదల చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు నిర్మాతలు, దర్శకురాలు, చిత్ర సమర్పకురాలు తబితా సుకుమార్ తమ కృతజ్ఞతలు తెలియజేస్తారు.

## సాయికుమార్ 50 ఏళ్ల ప్రస్థానం..

### ఎన్నో అవార్డులు, ఎన్నెన్నో రివార్డులు



సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాట కంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్ ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటే శాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు.

## ఆడపిల్లను కాపాడుకుందాం- మంత్రి సీతక్క.



ఇక్కడికి అతిథిగా వచ్చిన సీతక్క గారికి, మీడియా వారికి నా నమస్కారం. ఈ పాట చేయడానికి ముఖ్య కారణం మనం ప్రస్తుతం బయట చూస్తున్న పరిస్థితులు. క్యాన్సర్ కంటే దారుణంగా వ్యాపిస్తుంది ఈ రేప్ అనే వ్యాధి. నాకు ఈ పాట వినగానే యమ లీల సినిమాలో పాట గుర్తొచ్చింది. దర్శకుడు రమణా రెడ్డి ఇక్కడ నుండి అమెరికా వెళ్లి మన దేశానికి ఏమైనా చేయలని అనుకుని తిరిగి వచ్చి ముందుగా ఈ పాటతో మొదలు పెట్టాడు. పాట విన్న వెంటనే నేను ఈ పాటని మన రాష్ట్రానికి, ఆడవారికి డెడికేట్ చేయాలి అనుకున్నాము. ఈ పాట పూర్తిగా అన్ని చానల్స్, ఆడియో కంపెనీలకు ఉచితం. కేవలం మంచి అనేది అందరికీ వెళ్ళాలి అనే ఉద్దేశంతో చేశాం. ఈ పాట మూడు మతాల వారు ఒక మెసేజ్ తో ఇస్తే బాగ వెళ్తుంది అని ఈ విధంగా షూట్ చేయడం జరిగింది. అలాగే ఈ పాటలో నటించేందుకు ముంబై నుండి వచ్చినందుకు హీరోయిన్ కామ్నా గారికి ధన్యవాదాలు. నా సోదరి సమానురాలు సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.